తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 210 పేజీలు: 10+4 వెల: 6.50






మంచినీటిని పరిశీలిస్తున్న మంత్రి సవిత

# తీరు మారకపోతే కఠిన చర్యలు

>> ఆమె అసహనం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు పొందుపరచకపోవడంపై మండిపడ్డారు. నెల రోజుల నుండి సరుకుల వివరాలు రిజిస్టర్లలో పొందుపర్చకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు వుండడాన్ని మంత్రి గమనించారు. ఇటువంటి బియ్యాన్ని పిల్లలకు వండి పెడుతున్నారా అని వార్డెన్‌పై ఫైర్ అయ్యారు. బియ్యాన్ని బాగా శుభ్రం చేసిన తరువాత విద్యార్థులకు వండి పెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్ల నిర్వహణ నిర్వాహణ చకచోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెను నక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల విశ్రాంతి గదులను, బెడ్లను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యుత్ సదుపాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్‌ను నిలదీశారు. తక్షణం గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ సదుపాయం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

**భయం లేకుండా నాకు ఫిర్యాదు చేయండి :** రెసిడెన్షియల్ సిబ్బందిని బయటపెట్టి తరగతి గదుల తలుపులు వేసి విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు మీ బాగోగుల కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారని ప్రతి రూపాయి కూడా మీకు చేరాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. భోజనం సరిగా పెడుతున్నారా చదువు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏపి ఆటలు ఆడుతున్నారని ఆరా తీశారు. ఏ చిన్న సమస్య వచ్చినా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా తన ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. భయం లేకుండా ఏ సమస్య వున్నా తన దృష్టికి తీసుకురావాన్నారు. మన రాజధాని ఏది, మన ముఖ్యమంత్రి ఎవరూ, మన విద్యాశాఖామంత్రి ఎవరూ అని విద్యార్థులను అడిగి మంత్రి సవిత తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థులంతా క్షేమం: మంత్రి డోలా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

విద్యార్థులు అందరికి మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుందన్నారు. ఈ గురుకుల ఆశ్రమాన్ని తనిఖీ చేస్తామన్నారు. గురుకుల పాఠశాలల్లో పరిస్థితులను సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# వికసిత్ ఏపి కోసం ప్రణాళిక

>> ఆదాయం పెరుగుతుంది.పేదల జీవనం మెరుగవుతుందన్నారు.సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ చూశానన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంట్ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు.రాష్ట్రంలో పాలిటికల్ గవర్నెన్స్ అనేది ఉంటాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉంటాలి. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధికమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20ఏళ్ల 20 ఏళ్ళ వెనక్కు తీసుకువెళ్లాడు. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో మన రాష్ట్రానికి కీలకంగా అమరావతి అభివృద్ధి,పోలవరం నిర్మాణ వేగానికి సహకరించే విధంగా రూ.15వేల కోట్లు కేటాయించింది.ఇది మనకు కొంత ఊరట.నీతి ఆయోగ్ సమావేశంలో తాము పోలవరం నిర్మాణానికి రూ.12500 కోట్లు నిధులు కేటాయింపుతో పాటు, కొత్త దయాఫ్రంవాల్ నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం మిషనమోడ్‌లో స్వర్ణచతుర్భుజి ద్వారా దేశవ్యాప్తంగా రహదారుల అనుసంధానం చేసినట్టుగానే ఇప్పుడు నదుల అనుసంధానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందుకోసం జాతీయస్థాయి రోడ్ మ్యాప్ రూపొందించాలి. తద్వారా జలాలవరంగా భవిష్యత్తులో ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించవచ్చు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ది పొందిందో అందరూ చూశారని ఇప్పుడు ఇందులో ప్రజలకు కూడా భాగస్వాములను చేయాలని కోరారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా వికసిత్ ఏపీ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికసిత్ ఏపీ 2047లోని అంశాలను నీతి ఆయోగ్ ప్రతినిధుల భేటీలో ప్రస్తావించారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏ విధంగా ఉపకరిస్తాయో చెప్పారు. జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్ చేపట్టనున్న ప్రణాళికలను నీతి ఆయోగ్ సమావేశంలో వివరించారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. సేవలరంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ ఆవశ్యకతను నీతి ఆయోగ్ ప్రతినిధుల భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. పరిశ్రమలు పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీని తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రం లోని వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా మారుస్తామని, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందించే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధి పై దృష్టి పెట్టేలా ప్రణాళికలను సీఎం వివరించారు. డిజిటల్ గవర్నెన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆర్కిటెక్చర్‌కి ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

>> అలాగే దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్చలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇవ్వాల్సి రావచ్చును. సుస్థిరతనే ఈ అంశాన్ని ప్రధాని చిత్తశుద్ధితో సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సముచిత నిర్ణయం తీసుకున్నారన్నారు. కమిటీ సిఫార్సుల మేరకు ఏకీకృత పింఛన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగి అతని సర్వీసులో చివరి ఏడాదికి ముందు 12 నెలల సగటు మూలిక వేతనంతో లెక్క కట్టి ఇందులో సగభాగం యాభై శాతం దరకు కేంద్ర ప్రభుత్వం సిబ్బందికి పెన్షన్‌గా నిర్ధారించనున్నట్లు ఆయన తెలిపారు. యుపిఎస్ స్కీమ్ ద్వారా దేశవ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో63 వేలమంది, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 15,013 సిబ్బంది ఉండగా వీరిలో 3,313 మంది పాతపెన్షన్ పథకంలో కొనసాగుతుండగా, 2004 జనవరి 01 తర్వాత ఎంపికైన 11,700 మంది సిబ్బందికి 2025 ఏప్రిల్ 01, నుంచి అమలులోకి రాబోతున్న యుపిఎస్ పథకం ద్వారా 75 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. పదేళ్ల సర్వీస్ చేసిన సిబ్బందికి కనీస పెన్షన్‌గా 10వేల రూపాయల పెన్షన్ లభిస్తుందన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన ఉద్యోగి భార్యకు 60 శాతం పెన్షన్ చెల్లించడం జరుగుతుందన్నారు. సమావేశంలో పిఆర్వో హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల వేతనం ఇక రూ.15 వేలు

>> రు. ఆలయంలో వారందించే సేవలను గుర్తించి రూ.10వేల వేతనం వచ్చే అర్చకులకు ఇకపై రూ.15వేలు,ఆలయాల దూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.5 నుంచి రూ.10వేలకు పెంపు, నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3వేలు భృతి కల్పించామన్నారు.నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.24వేలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేవాలయ ఆస్తుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు చేపడతామన్నారు.సింహాచలం పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.టీటీడీలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి చర్యలు తప్పవన్నారు.శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.



మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

# కలుషితాహారంతో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

>> అన్నారు. మంగళవారం ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలను జిల్లాకలెక్టర్ షణ్మోహన్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి పరామర్శించారు. ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలతో స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అందిస్తు_న్న చర్యలను వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహం వద్ద తాగునీరు, భోజనశాల, వంటగది ఇతర పరిసర ప్రాంతాలను గురుకుల పాఠశాల అధికారులు,వైద్య ఆరోగ్యం,రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్,ఫుడ్ కంట్రోల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించి, పూర్వాపరాలను విచారించారు. వసతి గృహాల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశుభ్రత పాటించడంతో పాటు సుర్యక్షిత మంచినీరు అందించాలని అధికారులకు తెలిపారు.

**విద్యార్థులంతా సురక్షితం: కలెక్టర్ షణ్మోహన్ సగిలి** అస్వస్థతకు గురైన ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారన్నారు. తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఏ ఒక్క విద్యార్థికి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ:** ఏలేశ్వరం గురుకుల పాఠశాల వసతి గృహంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించడంతో పాటు సురక్షిత మంచినీరు విద్యార్థులకు అందించాలన్నారు. అస్వస్థతకు గురైన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏలేశ్వరం సిహెచ్‌సిలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ ఒక్క విద్యార్థికి ఒక్కొక్క వైద్య సిబ్బందిని పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేదని, అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. తాగునీరు, ఆహారం పరీక్షలకు పంపించడం జరిగిందని, ఫలితాలనంతరం జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. నరసింహ నాయక్,డీసీహెచ్ఎస్‌ఓ డాక్టర్ స్వప్న, ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహ హమూర్తి, కమిషనర్ కె.శివప్రసాద్,తహసీల్దార్ ఆర్‌వి వెంకటేశ్వరరావు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**'15 రోజుల క్రితమే హెచ్చరించిన మీడియా'**

ఇదే గురుకుల పాఠశాలలో గత 15 రోజుల క్రితం మీడియా ప్రతినిధులు సందర్శించి అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఇంచార్జి ప్రిన్సిపాల్‌కు విషయం తెలిపారు. దానిని తేలిగ్గా తీసుకున్నారు.ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించిన మీడియా ప్రతినిధులు ఆరోజు పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. కానీ తర్వాతరోజు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠశాలలో వాతావరణం అంతా పరిశుభ్రంగా ఉందని పౌష్టికాహారం విద్యార్థులు అందిస్తున్నామని మీడియా ప్రతినిధులు తెలిసిన ఆరోపణలు అవాస్తవాలని వీడియో ద్వారా తెలియజేశారు. నిజానికి వారు చెప్పింది జరిగి ఉంటే ఈ రోజు 60 మంది విద్యార్థులకు ఫుడ్‌పాయిజనింగ్ అయ్యేదికాదు కదా అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏలూరులో వైఎస్సార్సీకి భారీ షాక్

>>లో చేరారు.వీరితోపాటుఈయుడిఏ మాజీ చైర్మన్,ప్రస్తుత వైకాపా పట్టణ అధ్యక్షులు బి.శ్రీని వాస్,ఏఎంసీ మాజీ చైర్మన్ మంచం మైబాబుతో పాటు పలువురు వైసీపీ నేతలు విద్య,ఐటి శాఖమంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి నుంచి వైకాపా గుణపాఠం నేర్చుకోలేదని,ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 28-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, శ్రావణమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి రా. 1.20,
మృగశిర ఉ. 3.52,
వర్జ్యం రా. 12.32-2.11
దు.ఉ. 11.52-12.42
శుభసమయం : ఉ.9.15-10.00, సా.5.30-6.15,
రాహుకాలం – మ.12.00-1.30

## వారఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**వృషభం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వారిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**మిథునం:** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం:** భూములు క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆభరణాలు కొనుగోలు.

**సింహం:** – రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా వుంటుంది. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**వృశ్చికం:** చిరకాల ప్రత్యర్థులు మీ దారికి వస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. బంధువుల కలయిక.

**మకరం:** ఉద్యోగుల పదోన్నతులు పొందుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

– శ్రీమతి మలపాక లీలావెంకటేష్, కోట, హైదరాబాద్

# మదనపల్లెలో మళ్లీ సిఐడి తనిఖీలు

## సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహన కేసులో విచారణ

## ఉద్యోగులు, కీలక నేతల ఇళ్లల్లో సోదాలు

## ఆందోళనలో ఉద్యోగులు, నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 27 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సిఐడి పోలీసులు మళ్ళీ తనిఖీలు నిర్వహించారు. గతనెల 21న సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కీలక దస్త్రాలు దహనమైన విషయం తెలిసిందే. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రంలో సంచలనం రేపింది. దీనిపై అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా స్పందించి డిజిపి తిరుమల ద్వారకా రావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌లను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకు పంపించి విచారణ చేపట్టడం జరిగింది. అప్పట్లో ఈ ఘటనకు సంబంధించి ప్రమాద ఘటనలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వీఆర్వో రమణయ్యతో పాటు సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్, ఆర్డీఓలు హరిప్రసాద్, ఎంఎస్. మురళీలను విచారించడం జరిగింది. ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా కూడా ఈ ఘటనపై విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. తదనంతరం వీరు ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇద్దరి ఆర్డీఓలను, సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. 8మందిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటు న్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గమైన ఇళ్లల్లో సోదాలు చేసి కీలక డాక్యుమెంట్లను కూడా స్వాధీనంచేసుకోవడం జరిగింది. అప్పట్లో మంత్రి అనుచరుడు మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వి.మాధవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, మంత్రి పిఏలు శశికాంత్, తుకారం ఇళ్లల్లో సోదాలు చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. మళ్ళీ సోమ,మంగళవారం రెండురోజులు పాటు సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ ఆధ్వర్యంలో సిఐడి పోలీసులు సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన ఘటనపై ఉద్యోగులను వేర్వేరుగా విచారించారు.

# తీహార్ జైలు నుంచి కవిత విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 27. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలలుగా తీహార్ జైల్లో వున్న బీఆర్ఎస్ ఎంఎల్సీ కవితకు ఎట్టకేలకు బెయిల్ మంజూరయ్యింది. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను మంగళవారం విచారించిన సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా కవితకు బెయిల్ లభించడంతో ఢిల్లీలో మకాం వేసిన బీఆర్ఎస్ ఎంఎల్ఏలు కెటిఆర్, హరీష్ రావు తదితరులు, తెలంగాణలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బెయిల్‌కు సంబంధించిన వ్యవహారాలు మంగళవారం సాయంత్రం పూర్తవడంతో రాత్రి తొమ్మిది గంటల సమయంలో కవిత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు బెయిల్ సందర్భంగా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కవిత బుధవారం నాడు ఢిల్లీలోని ట్రయల్ కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) ఎదుట హాజరు కానున్నారు. లిక్కర్ స్కాంలో గత మార్చి 15వ తేదీ సాయంత్రం ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అదే రోజున కవితను ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి తీహార్ జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత తీహార్ జైల్లో వుండగానే కవితను సిబిఐ కూడా అరెస్టు చేసిం ది. అనంతరం మొదట ఈడీ, ఆ తరువాత సిబిఐ అధికారులు కవితను కస్టడీలోకి తీసుకుని విచారించి లిక్కర్ స్కాంపై వాంగ్మూలం తీసుకున్నారు. అప్పటి నుంచి కవిత తీహార్ జైల్లోనే వున్నారు. కవిత దాఖలు చేసుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్లను, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను మొదట ట్రయల్ కోర్టు, ఆ తరువాత ఢిల్లీ హై కోర్టు వరుసగా కొట్టివేశాయి.

## THE GOVERNMENT OF BODOLAND — Results of 27/08/2024 — M.R.P. ₹.2/-

| FUTURE SERIES Dr No:9 | SINGAM SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 108354 | 1st Prize Rs.100000/- 328187 |
| 2nd Prize Rs.7000/- 18757 | 2nd Prize Rs.7000/- 33783 |
| 3rd Prize Rs.3500/- 02242 17516 31580 37908 38559 41280 53529 55244 84471 99472 | 3rd Prize Rs.3500/- 00260 13491 29209 36902 51727 52935 53053 63258 78259 79541 |
| 4th Prize Rs.200/- 0693 2899 4167 4210 4524 5105 7316 7621 7667 8673 | 4th Prize Rs.200/- 0424 0862 0911 1142 2913 3060 4139 4521 5328 8116 |
| 5th Prize Rs.100/- 0480 2184 2935 3564 6355 6559 6633 8264 8420 9212 | 5th Prize Rs.100/- 2260 3671 4562 4851 4974 6062 6088 8179 9153 9561 |
| 6th Prize Rs.50/- 0003 1755 3551 5529 6655 8394 0005 1914 3756 5614 6859 8409 0024 1944 3778 5637 6891 8499 0073 2104 3875 5681 6982 8523 0337 2234 3876 5704 7078 8554 0686 2582 3902 5844 7105 8682 0772 2624 4123 5856 7141 8710 0859 2679 4463 5924 7328 8901 1264 2752 4681 5993 7485 8938 1331 2911 4911 5998 7513 8971 1359 2865 4999 6026 7531 8996 1423 2961 5043 6138 7539 9120 1428 2970 5108 6193 7567 9481 1566 3195 5145 6218 7868 9840 1604 3362 5180 6287 8004 9922 1627 3468 5183 6476 8032 1740 3471 5238 6503 8202 | 6th Prize Rs.50/- 0014 1380 3277 4845 6413 8335 0042 1383 3311 4927 6532 8474 0057 1437 3596 5102 6867 8475 0072 1500 3681 5231 7012 8543 0317 1553 3711 5372 7160 8617 0341 1614 3977 5417 7222 8627 0350 1885 4007 5467 7224 9026 0421 1916 4049 5633 7259 9258 0458 2023 4052 5814 7336 9371 0510 2042 4058 5913 7504 9400 0755 2663 4130 5989 7588 9438 0967 2767 4163 6156 7641 9532 1000 2832 4289 6167 7689 9852 1115 2842 4362 6242 7711 9864 1240 2956 4629 6339 8036 9868 1314 3204 4685 6349 8274 1353 3266 4765 6412 8283 |

| ABBLE SERIES Dr No:9 | NALLANERAM SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 358617 | 1st Prize Rs.100000/- 855245 |
| 2nd Prize Rs.7000/- 55422 | 2nd Prize Rs.7000/- 78711 |
| 3rd Prize Rs.3500/- 06287 24755 26068 44710 45561 46868 73239 74412 91413 94998 | 3rd Prize Rs.3500/- 07286 16687 34714 46703 51241 51430 53218 69873 70829 86598 |
| 4th Prize Rs.200/- 0160 0537 2788 5468 6128 8771 8957 9123 9193 9646 | 4th Prize Rs.200/- 0237 0339 0897 1042 1405 2824 2885 4522 5327 7206 |
| 5th Prize Rs.100/- 0511 0583 1127 1786 2253 2269 7775 8599 9187 9566 | 5th Prize Rs.100/- 0290 1418 1791 3528 4345 4756 5351 6345 9382 9283 |
| 6th Prize Rs.50/- 0231 1924 3553 5110 7119 8627 0293 1971 3622 5172 7170 8995 0504 2038 3672 5214 7186 9042 0572 2487 3676 5493 7386 9133 0887 2497 3888 5593 7578 9183 0925 2502 3958 5603 7597 9231 0938 2559 3969 5809 7671 9279 1025 2764 4108 6051 7697 9304 1087 2767 4463 6052 7756 9422 1170 2925 4678 6107 7840 9439 1326 2943 4826 6263 7979 9643 1366 2946 4828 6315 8068 9707 1574 3093 4925 6359 8217 9757 1622 3116 4941 6429 8302 9863 1681 3185 5015 6682 8412 9995 1775 3510 5073 6745 8447 1887 3526 5092 6839 8549 | 6th Prize Rs.50/- 0010 1365 2698 4924 6722 8590 0137 1412 2822 4952 6988 8637 0322 1422 2855 5162 7134 8677 0351 1565 2905 5232 7299 9042 0451 1723 2929 5646 7396 9211 0488 1790 3249 5693 7498 9217 0562 1800 3337 5804 7514 9309 0602 1974 3369 5827 7717 9492 0670 2037 3372 5936 7753 9655 0738 2107 3624 5947 7835 9659 0805 2243 3809 6057 7874 9661 0932 2245 4075 6176 7889 9666 0936 2252 4169 6301 7926 9723 0977 2391 4347 6307 8028 9730 1198 2458 4366 6515 8134 9848 1251 2559 4584 6606 8232 1362 2694 4690 6624 8541 |

| KUIL SERIES Dr No:9 | ROSA SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 067186 | 1st Prize Rs.100000/- 633914 |
| 2nd Prize Rs.7000/- 33055 | 2nd Prize Rs.7000/- 12223 |
| 3rd Prize Rs.3500/- 04046 05026 06388 06687 09025 19952 49190 85700 86094 97765 | 3rd Prize Rs.3500/- 01912 12503 32302 34588 42700 43596 68155 78704 79508 98955 |
| 4th Prize Rs.200/- 1421 1517 2408 2529 2587 4773 4896 7604 9291 9634 | 4th Prize Rs.200/- 2245 2887 3561 3826 4862 5418 5536 5989 6546 9510 |
| 5th Prize Rs.100/- 2351 3214 4580 4821 4828 5417 6406 6433 7790 9851 | 5th Prize Rs.100/- 1287 1388 3969 3977 5330 5580 5652 7315 7826 9540 |
| 6th Prize Rs.50/- 0012 1911 3770 5574 7513 8770 0073 1961 3841 5880 7736 8775 0137 2076 3997 6056 7739 8993 0253 2088 4064 6210 7753 9061 0370 2121 4068 6325 7754 9117 0382 2166 4223 6350 7774 9208 0643 2179 4232 6629 7824 9310 0652 2189 4573 6714 7878 9378 0840 2304 4676 6795 7970 9423 0846 2326 4683 6799 8193 9465 0863 2406 4767 6837 8200 9506 1082 2439 4984 6855 8237 9635 1348 2474 5022 7218 8263 9649 1501 2581 5091 7275 8479 9691 1514 3261 5096 7317 8495 9961 1577 3577 5278 7328 8544 1628 3675 5431 7404 8740 | 6th Prize Rs.50/- 0026 1804 4226 5676 7089 8826 0151 1986 4247 5796 7192 8833 0455 1996 4363 5805 7206 8857 0491 2346 4531 5851 7486 8861 0536 2408 4646 5983 7527 8950 0550 2594 4661 6027 7700 9035 0594 2634 4666 6033 7737 9052 0680 2685 4696 6159 7753 9087 0694 2863 4742 6247 7770 9105 0834 2903 4873 6288 7869 9125 0936 3117 4939 6303 8084 9606 1148 3369 4966 6357 8090 9625 1205 3711 5067 6471 8139 9684 1394 3842 5128 6553 8462 9732 1417 3865 5180 6843 8493 9911 1470 3900 5474 6971 8651 1597 3961 5620 7050 8716 |

| KUMARAN SERIES Dr No:9 | VISHNU SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 184518 | 1st Prize Rs.100000/- 974609 |
| 2nd Prize Rs.7000/- 98489 | 2nd Prize Rs.7000/- 84299 |
| 3rd Prize Rs.3500/- 12999 19604 18288 37428 41108 68551 80028 90057 92508 94518 | 3rd Prize Rs.3500/- 01124 19550 29358 37637 41213 48347 57486 90259 94523 99909 |
| 4th Prize Rs.200/- 2958 3621 3670 4388 4494 4949 5808 6671 8303 8389 | 4th Prize Rs.200/- 2259 2817 2963 4755 4873 4973 5181 7161 8456 9840 |
| 5th Prize Rs.100/- 0830 1611 2304 4677 5852 6600 8374 8530 8643 9017 | 5th Prize Rs.100/- 0829 4284 4364 5421 7009 7027 7446 7520 9006 9800 |
| 6th Prize Rs.50/- 0075 2438 4619 5996 7598 9046 0197 2474 4658 6080 7636 9098 0407 2733 4843 6190 7659 9161 0429 2807 4853 6190 7830 9288 0487 2809 5122 6225 7718 9200 0780 2894 5129 6318 7731 9353 0843 2921 5330 6344 7753 9450 1280 2928 5352 6407 7820 9451 1318 3111 5374 6549 7842 9493 1473 3286 5394 6686 8068 9639 1541 3289 5549 6751 8109 9706 1627 3304 5647 6785 8190 9726 1850 3876 5840 7025 8511 9877 1900 4060 5866 7352 8554 9883 1941 4111 5901 7381 8695 9906 2072 4232 5927 7409 8715 9950 2136 4413 5961 7418 8774 2416 4492 5983 7499 8997 | 6th Prize Rs.50/- 0313 1619 3121 4928 6911 8933 0417 1710 3143 5105 6938 8996 0427 1771 3204 5138 7012 8998 0629 1797 3522 5314 7050 9048 0706 2087 3635 5328 7124 9126 0857 2099 4010 5333 7402 9193 0862 2101 4035 5553 7482 9311 1002 2180 4157 5866 7549 9347 1018 2294 4170 6077 8061 9388 1059 2373 4291 6098 8130 9478 1175 2414 4296 6152 8326 9718 1282 2472 4375 6223 8485 9732 1396 2524 4457 6226 8529 9877 1427 2789 4495 6309 8696 9880 1488 2831 4597 6362 8784 9985 1554 2986 4669 6397 8883 1579 3045 4897 6669 8919 |

| DEAR SERIES Dr No:9 | THANGAM SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 599361 | 1st Prize Rs.100000/- 937430 |
| 2nd Prize Rs.7000/- 26983 | 2nd Prize Rs.7000/- 33947 |
| 3rd Prize Rs.3500/- 03501 09258 37974 44185 66186 69210 82237 89790 91076 93571 | 3rd Prize Rs.3500/- 31532 46319 47557 56725 77957 81473 84423 84448 88474 99954 |
| 4th Prize Rs.200/- 0272 0310 3394 3725 3929 5600 7016 7373 7900 8167 | 4th Prize Rs.200/- 1044 1177 2206 2659 4359 4187 5268 7624 7934 9847 |
| 5th Prize Rs.100/- 2697 3602 5365 6029 6074 6505 8261 8669 9165 9382 | 5th Prize Rs.100/- 0072 3816 3827 3993 4809 5640 5681 6754 9579 9750 |
| 6th Prize Rs.50/- 0066 1274 2761 5126 6491 8567 0139 1451 2943 5280 6730 8847 0222 1468 3020 5383 6751 9120 0355 1698 3118 5400 6846 9123 0576 1747 3175 5414 7059 9196 0583 1927 3296 5445 7085 9321 0607 1946 3328 5543 7089 9356 0628 1961 3350 5639 7215 9445 0693 2001 3682 5642 7599 9458 0774 2015 3842 5677 7777 9497 0855 2084 3980 5682 7843 9650 0881 2246 4113 5768 8056 9740 0905 2317 4306 5948 8085 9768 1124 2323 4487 6216 8113 9837 1160 2471 4524 6424 8192 9912 1164 2531 4682 6433 8224 1176 2587 5029 6457 8276 | 6th Prize Rs.50/- 0048 1304 2509 4884 6956 8861 0156 1535 2643 5036 7050 9019 0168 1564 3140 5081 7060 9030 0236 1592 3241 5223 7185 9048 0271 1627 3323 5270 7307 9165 0300 1637 3552 5291 7326 9194 0313 1723 3563 5403 7330 9207 0438 1840 3646 5460 7363 9431 0450 1845 3780 5510 7454 9448 0457 1876 3828 5555 7482 9492 0551 1929 3883 5667 7838 9561 0650 2333 3886 6215 7958 9584 0693 2377 4020 6284 8210 9777 0736 2378 4075 6551 8348 9897 0939 2450 4219 6592 8433 9948 1123 2464 4489 6769 8448 1193 2505 4581 6939 8582 |

| SWARNALAXMI SERIES Dr No:9 | LION SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 625440 | 1st Prize Rs.100000/- 824907 |
| 2nd Prize Rs.7000/- 47888 | 2nd Prize Rs.7000/- 57675 |
| 3rd Prize Rs.3500/- 14512 25808 36278 36937 47387 58837 69530 71669 82257 93365 | 3rd Prize Rs.3500/- 13246 13984 24309 35302 46254 46909 57343 68866 79629 92526 |
| 4th Prize Rs.200/- 1087 1161 5259 5376 5971 6078 7465 8049 8264 9820 | 4th Prize Rs.200/- 0628 0768 0997 2317 4730 5037 5649 5693 6767 9169 |
| 5th Prize Rs.100/- 0102 1665 3198 3306 3436 5702 6454 6801 7564 8562 | 5th Prize Rs.100/- 1464 2242 2780 3332 3800 5752 7557 7834 8370 9524 |
| 6th Prize Rs.50/- 0014 1839 3392 5377 7455 8541 0067 1883 3411 5414 7467 8597 0125 1947 3554 5563 7544 8897 0159 1987 3657 5751 7598 8950 0174 2009 3781 5760 7601 9152 0175 2188 3801 5869 7697 9226 0238 2258 3817 6070 7729 9431 0248 2286 3913 6335 7822 9536 0269 2349 3953 6399 7882 9552 0472 2363 4332 6531 7942 9622 0717 2372 4416 6585 7966 9662 0952 2515 4812 6811 8006 9708 1093 2658 4839 6905 8069 9939 1310 2729 4896 7064 8195 9942 1603 2743 5057 7081 8248 9975 1738 3120 5271 7263 8258 1832 3219 5291 7313 8538 | 6th Prize Rs.50/- 0030 1548 3016 4605 6074 8540 0036 1634 3019 4617 6298 8697 0099 1730 3192 4356 6303 8750 0210 1799 3201 4360 6369 8773 0244 1805 3204 4376 6377 8844 0414 2032 3371 4570 6384 8961 0517 2071 3374 4604 6410 8978 0529 2232 3480 4714 6899 9111 0730 2257 3561 4748 7021 9583 0775 2260 3586 4782 7036 9602 0829 2262 3689 5022 7256 9663 0884 2292 3640 5129 7325 9693 1059 2495 3663 5155 7375 9739 1079 2670 3824 5216 7466 9801 1179 2706 3831 5292 7553 9828 1363 2958 3940 5500 7803 9851 1476 3007 3948 5532 8363 1474 3009 3951 6057 8463 |



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 210 పేజీలు: 10+4 వెల: 6.50



బెంగాల్‌లో మళ్లీ పెల్లుబికిన ఆందోళనలు 7లో

భారత్ బయోటెక్ నుంచి కలరా వ్యాక్సిన్




మంగళవారం మంత్రి లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు

## ఏలూరులో వైఎస్సార్సీకి భారీ షాక్

### టిడిపిలో చేరిన మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 27,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.ఏలూరులో వైసీపీ కి భారీ షాక్ తగిలింది.ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి) నేతృత్వంలో ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్.ఎం.ఆర్.పెదబాబు టిడిపి >>2

# వికసిత్ ఎపి కోసం ప్రణాళిక

### నీతి ఆయోగ్ బృందంతో సిఎం చంద్రబాబు భేటీ

### వచ్చే ఐదేళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం

### అమరావతి, పోలవరం నిర్మాణానికి నిధులివ్వాలని సిఎం వినతి



**విజయవాడ.ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యుత్తమ స్థాయి రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని,రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందంజన ఉంచుతామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వెల్లడించారు. సీఎంతో నీతిఅయోగ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. వికసిత్ ఏపీ-2047 రూపకల్పనపై చర్చించారు. 2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని నీతి అయోగ్ ప్రతినిధులకు సీఎం స్పష్టం చేశారు. అందుకే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబరు2 నాటికి ఈ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని స్పష్టం చేసారు. మాక్రోటు మైక్రో విధానం అవలంబించేలా చర్యలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. వచ్చే ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని హై వాల్యూ అగ్రీ ప్రాసెసింగ్ హబ్‌గా రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేశ తూర్పుతీరానికి ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఆయన ఢిల్లీ పర్యటనలోని కీలకంశాలు, నీతిఆయోగ్ సమావేశ విషయాలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సీఎం చంద్రబాబు పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం లేకుండా అందరికి సంక్షేమ వర్తింప చేయవచ్చునన్నారు. తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవస రమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవ సాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి.పేదరికం లేని సమాజం,జనాభా సమతుల్యతపైకసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేస్తామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొ స్తామన్నారు, అట్టడగుస్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు. మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళిక యుతంగా కార్యాచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి >>2

## నేడు ఇ-కేబినెట్ భేటీ

### అంతా ఆన్‌లైన్‌లోనే..

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ ఈ నెల 28న జరుగనుంది. బుధవారం ఉదయం 11 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఏపీ సర్కాకు ఈ-కేబినెట్ భేటీని నిర్వహించనుంది. 2014-2019మధ్య కాలంలో నాటి టిడీపి ప్రభుత్వం ఈ-కేబినెట్ నిర్వహించింది. తిరిగి మళ్ళీ రేపటి నుండి ఈ-కేబినెట్ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. అజెండా మొదలు కొని కేబినెట్ నోట్స్ వరకు ఆన్‌లైన్ ద్వారానే మంత్రులకు ప్రభుత్వం అందచేయనుంది. ఈ-కేబినెట్ నిర్వహణపై మంత్రుల వ్యక్తిగత కార్యదర్శులకు ప్రభుత్వం శిక్షణ నిచ్చింది. ఈ-కేబినెట్ వల్ల ఉపయోగాలను జీఏడీ పొలిటికల్ సెక్రటరీ సురేష్‌కుమార్ వివరించారు. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలకాంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

### జగన్ విదేశ పర్యటనకు

## సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమాస్తుల కేసులో నిందితునిగా ఉన్న మాజీ సిఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్ళేందుకు సిబిఐ కోర్టు అనుమతిచ్చింది. సెప్టెంబరు 3నుండి 25 వరకు కుమార్తె పుట్టిన రోజు కోసం యుకె వెళ్లేందుకు ఆయన కోర్టు అనుమతిని కోరారు. యుకె వెళ్ళే ముందు పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నెంబరు,మెయిల్ వివరాలు కోర్టుకు,సిబిఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్‌కు ఐదేళ్ళ కాలపరిమితితో కొత్తపాస్‌పోర్టు జారీకి కూడా సిబిఐ కోర్టు నుండిఅనుమతి లభించింది.జగన్‌కు విదేశాలకు వెళ్లేందుకు అనుమతినివ్వవద్దని సీబీఐ తరపున్యాయవాదులు అభ్యంతరం పెట్టారు. వారి వాదనలను సిబిఐకోర్టు తోసిపుచ్చింది.

## అర్చకుల వేతనం ఇక రూ.15 వేలు

### ఆలయ ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.10వేలకు పెంపు

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** మనోక్లేశాలు దరి చేరనివ్వని రీతిలో దేవాలయాలను అత్యంత ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆధ్యాతిక పర్యాటక కేంద్రాలు అలయాలను అభివృద్ధి చేసేందుకు ఎండో, పారెస్ట్, టూరిజం మంత్రులతో కమిటీ వేస్తున్నామన్నారు.దేవాలయాల్లో ఆధ్యాత్మికత వెల్లి విరవాలని,దేవాలయాల్లో అపచారాలకు చోటు ఉండకూదన్నారు.బలవంతపు మత మార్పిడులు, అన్యమతస్తులు రాకూడదన్నారు.భక్తుల మనోభావాలకు ,ఆగమశాస్త్ర నిబంధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పి స్తామన్నారు. అర్చకస్వాముల సంక్షేమానికి ప్రత్యేకనిర్ణయం తీసుకున్నామన్నా >>2

# నాకు రక్షణ కల్పించండి

**కడప క్రైం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్‌వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఈ కేసులో ముద్దాయిగా ఉన్న ప్రధాన అనుచరుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిల నుంచి తనకు, తన కుటుంబీకులకు ప్రాణహాని ఉందని వారి నుంచి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును వివేకా కేసులో అప్రూవర్‌గా ఉన్న షేక్ దస్తగిరి విన్నవించాడు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన దస్తగిరి అనంతరం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడాడు. వివేకా హత్య కేసులో తాను ఏ4 నిందితునిగా ఉండి అప్రూవర్‌గా మారానని అప్పటి నుంచి సీబీఐ వారు కోర్టు ఆదేశాల మేరకు తనకు గన్‌మెన్ సౌకర్యం కల్పించిందన్నారు. తాను జైలు నుంచి వచ్చిన తరువాత తమ సమీప బంధువుల అమ్మాయి ఎర్రగుంట్లలో ఎస్సీ కులానికి చెందిన అబ్బాయితో వెళ్లిపోయిందని ఆ విషయమై ఆ అమ్మాయి తల్లి నాతో చెప్పడంతో ఆమెతో కలిసి ఎర్రగుంట్ల పీఎస్‌కు వెళ్లి అక్కడ పోలీసులతో మాట్లాడిన సందర్భంలో అప్పట్లో ఉన్న ఎస్సైతో పాటు సీఐ ఈశ్వరయ్య తనను కొట్టడంతో పాటు మానసికంగా వేధించి దుర్భాషలాడాడన్నారు. తనపై కిడ్నాప్ కేసు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించారని అంతేకాకుండా అమ్మాయి పంచాయతీకి వెళ్లిన తనను వివేకా కేసు విషయమై ఎస్పీ రాంసింగ్‌పై కేసు పెట్టాలని సీఐ ఈశ్వరయ్య తనను బెదిరించాడన్నారు. తనకు పై స్థాయి నుంచి ఒత్తిడి ఉందని వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిల ప్రమేయం ఉందని సీబీఐ ఎస్పీ రాంసింగ్ తనపై ఆవిధంగా చెప్పించి వారిని ముద్దాయిలుగా చేర్చారని ఎస్పీ రాంసింగ్‌పై వ్యతిరేకంగా సాక్షం చెప్పాలని అంతేకాకుండా ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు తెలపాలని తనపై ఒత్తిడి తెచ్చారన్నారు. అందుకు నిరాకరించడంతో తనపై కిడ్నాప్ కేసు మోపడం జరిగిందన్నారు. దేవిరెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి మెడికల్ క్యాంప్ ఉంచి ఆ నెపంతో జైలులో తను ఉన్న బ్లాక్‌లో కలిసి నీవు తమ రాజకీయ జీవితం నాశనం చేశామని వివేకా కేసులో అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిల పేర్లు చెప్పి నిందితులుగా చేశావని సీబీఐ రాంసింగ్ చెప్పడంతో అలా చేశానని చెప్పి కోర్టులో సాక్షం చెబితే రూ.20కోట్లు ఇవ్వడం చేస్తామని అలాగే తమ కుటుంబంలో ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తామని లేనిపక్షంలో మిమ్మల్ని అంతం చేస్తామన్నాడన్నారు. ఆ సమయంలో ఆయనతో గొడవ జరిగిందని జైలు అధికారులు చైతన్యరెడ్డిని పంపారన్నారు. జైలు సూపరింటెండెంట్ జోక్యం చేసుకొని పై అధికారుల నుంచి ఒత్తిడి ఉందని వారిపై ఆరోపణలు మానుకోవాలని వారు బెదిరించారన్నారు. అంతేకాకుండా నాపై పలుచోట్ల కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని ఈ కేసులో అప్రూవర్‌గా మారినందుకు తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారని దస్తగిరి ఆరోపించాడు. నన్ను బెదిరించి నా కుటుం బీకులను, నన్ను చంపుతానని హెచ్చరిస్తున్న చైతన్యరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి అనుచరులు, వైకాపా నాయకులపై నా అభ్యర్థతను పరిశీలించి తమకు ప్రాణరక్షణ కల్పించి న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించినట్లు తెలిపాడు.

> కడప ఎంపి అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి, చైతన్యరెడ్డి నుంచి ప్రాణభయం ఉంది
>
> వివేకా కేసులో సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు పెట్టాలని నన్ను బలవంతం చేశారు..
>
> సెంట్రల్ జైలులో చైతన్యరెడ్డి నాపై దాడి చేసి బెదిరించాడు..
>
> సమగ్రంగా విచారించి న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించిన దస్తగిరి



అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న కలెక్టర్ షణ్మోహన్ సగిలి

## కలుషితాహారంతో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

### ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో దుర్ఘటన

### విద్యార్థులు సురక్షితం: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు27, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 60 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి విద్యార్థులకు శనగ పప్పు, క్యాబేజీ కూర పెట్టినట్లు ప్రిన్సిపాల్ కే.చంద్ర శారద తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానిక ఏఎంఎంకు విషయం తెలుపగా ఉదయం 9గంటలకు మరొక 20మంది విద్యార్థులు, 11 గంటల కు మరో 20మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 12గంటలకు మరో 16 మంది విద్యార్థులు నిరసించడంతో వీరందరిని అంబులెన్స్‌లో ఆరోగ్యశాఖ సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి కుదుటపడి, సురక్షితంగా ఉన్నారని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి >>2



మంగళవారం గుంతకల్లులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఎం ఎం.విజయకుమార్

## రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

### కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి ఊరట

### దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 63 వేల మంది

### సీమ రైల్వే డివిజన్‌లో 11,700 మందికి లబ్ధి

### డిఆర్ఎం విజయ్‌కుమార్ వెల్లడి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 27 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే సహా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖలో పని చేస్తున్న 23 లక్షల మంది సిబ్బందికి వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందే కేంద్ర ప్రభుత్వ ఏకీకృత పెన్షన్ స్కీమ్ అమలు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ ఎం.విజయ కుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన తన సంబంధిత ఉన్నతాధికారులైన సీనియర్ డిపిఓ జయశంకం చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగ్గాల వి. రామిరెడ్డి, డిపిఓ కార్పిల్ అరోగాలతో కలిసి మాట్లాడుతూ ఈ నెల 24న, కొత్త పెన్షన్ స్కీమ్‌పై కేంద్రప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వ కార్మిక సంఘాల ఉమ్మడి సంప్రదింపుల యంత్రాంగం మధ్యసుహృద్భావ వాతావరణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చలు సఫలమై, ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఉన్న డిమాండ్ నేపథ్యంలో సిబ్బంది పెన్షన్ సంస్కరణల కోసం కేంద్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథ్ అధ్యక్షతన ప్రధాని నరేంద్రమోదీ కమిటీ ఏర్పాటు చేశారని, ఈకమిటీ వందకుపైగా ప్రభుత్వఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు, >>2

# తీరు మారకపోతే కఠిన చర్యలు



భోజన నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి సవిత

> లేపాక్షి ఎంజెపి హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత ఫైర్
>
> హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి
>
> బాత్‌రూములు అపరిశుభ్రతపై మంత్రి మండిపాటు
>
> బియ్యంలో పురుగులు ఉండడంపై మంత్రి ఆగ్రహం
>
> ఏ సమస్య ఉన్నా స్వయంగా తనకు ఫోన్ చేయాలని మంత్రి సవిత సూచన

**లేపాక్షి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా, పురుగులు అన్నం పెడతారా మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి ఎంజెపి బిసిసంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బందిని, వార్డెన్‌ను రాష్ట్ర బిసిసంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం లేపాక్షి ఎంజెపి బిసి సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను మంత్రి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ కలియతిరిగి అన్ని గదులు, బాత్‌రూములను పరిశీలించారు. బాత్‌రూములకు డోర్లు, విద్యుత్ సదుపాయం లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాత్‌రూముల చుట్టు అపరిశుభ్రత వాతావరణం వుండడంపై పారిశుద్ధ్య సిబ్బందిపై మండిపడ్డారు. హాస్టల్ చుట్టు నీరు నిల్వ వుండడంతో పొరపాటున విద్యార్థులు జారి పడితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ప్రశ్నించారు. అపరిశుభ్రతతో పాటు నీరు నిల్వ వుండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా వుండడంతో ట్యాంకు చుట్టూ పాచి వుండడంతో మంత్రి మండిపడ్డారు. మీ ఇళ్లల్లో ఇలాగే వుంచుతారా మీ పిల్లలకు ఇంటి వంటి చోట్ల నీరు తాగనిస్తారా అంటూ వారిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా వుండాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్‌కు స్పష్టం చేశారు. విద్యార్థులకు జలుబు, జ్వరం లక్షణాలు వుంటే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించాలన్నారు. బయటి ఆహారాన్ని హాస్టల్‌లోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దన్నారు. వైద్యసిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి పేరు పేరునా ఉపాధ్యాయ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మంత్రి సవిత ఆకస్మిక తనిఖీకి రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అప్పటికప్పుడు హాస్టల్ పరిసరాలను నీటితో శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ దృశ్యాన్ని చూసి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తానొచ్చానని ఇప్పుడా శుభ్రం చేయడమని మండిపడ్డారు.

**రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై మండిపాటు :** మంత్రి సవిత స్టోర్ రూము, డైనింగ్ హాల్, వంటశాలను తనిఖీ చేశారు. స్టోర్ రూములో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో >>2


## మదనపల్లెలో మళ్లీ సిఐడి తనిఖీలు 2లో

వార్త

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.

-కోల్టన్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ప్రధానంగా పాలకులు కాలుష్య నివారణకు రూపొందిస్తున్న నిబంధనలు,చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం రోజురోజుకు విషతుల్యంగా మారిపోతున్నది. ఫలితంగా కోట్లాదిమంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. దేశంలో అంతకంతకు ఈ కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా తయారవుతున్నది. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఇటీ) తాజాగా భారత్‌లోని 76 నగరాల్లో వాయుకాలుష్యంపై చేసిన అధ్యయనంలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యం తగ్గించేందుకు క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే రోజుల్లో లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉందని అధ్యయనం స్పష్టం చేసింది. జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు 2019లో క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాల్లో ఉద్గారాలను నలభై శాతం తగ్గించగలమని ఈ అధ్యయనాన్ని బట్టిఅంచనా వేస్తున్నది. 2019 తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు పదకొండు నుంచి నలభై శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం వెల్లడిస్తున్నది. వాయుకాలుష్యాన్ని నగరాలు అరికట్టేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి హానికరమైన వాయుకాలుష్యం పెరుగుతుందని హెచ్చరించింది. వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించింది. ఇప్పుడే కాదు అంతకుముందు కూడా ఎన్నో అధ్యయనాలు కాలుష్య ప్రమాదం గురించి అనేక హెచ్చరికలు చేశాయి. కానీ అందుకు తగినట్టుగా పాలకులు చర్యలు తీసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా చలికాలం వస్తుందంటేనే కొన్ని నగరాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. కాలుష్యం కారణంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. దేశ రాజధాని ఢిల్లీలోనే కాదు, అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నట్లు వార్తలు అందుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్రమేపీ క్షీణిస్తున్నది. ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పర్యావరణం, నీటి, గాలి నాణ్యత, వాతావరణంలోని మార్పులు, అటవీ విస్తీర్ణం చెత్త నిర్వహణ తదితర అంశాలపై దేశంలోని ఆరు మెట్రోనగరాల్లో జరిపిన సర్వేలో అనేక విషయాలు వెలుగు చూశాయి. వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్నినగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరి కొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణ రంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి తదితర రాష్ట్రాల్లో నిబంధనలు అమలు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమవుతుందనే చెప్పొచ్చు. అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో నిర్దిష్టమైన ప్రణాళికలతో పటిష్టమైన చర్యలతో సఫలీకృతమవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాలుష్యానికి మూలమైన ఐదువందలకుపైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది. అడవుల సంరక్షణకు ప్రత్యేక దృష్టిసారించింది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగవదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నోచట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ముధూళి పేరుకుపోతున్నది. పెట్రోల్ డీజిల్‌లో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. మొత్తం మీద ఈ కాలుష్యం వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. భావితరం బాలబాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మార్చి గుండె జబ్బులకు కారణమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది.

మనిషి ఎలా మరణించాడన్నది ముఖ్యం కాదు. ఎలా జీవించాడన్నది ముఖ్యం.



వాల్టర్ స్కాట్

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యశుద్ధి అవసరం.



సి.డబ్ల్యు వెండెల్

# అయోమయంలో అన్నదాతలు!

**రుణమాఫీ అయినటువంటి లబ్ధిదారులు 24 లక్షలు కూడా దాటలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. రేషన్ కార్డులేకపోయినా రుణమాఫీ అవుతుందని జీవోలో చెప్పినాకూడా రేషన్ కార్డును కీలకంగా తీసుకొని మాఫీ చేస్తున్నారని చెప్పడంతో అంతగందరగోళం మొదలైంది.అందరికి రేషన్‌కార్డు ఉన్నా కరోనా సమయంలో గ్రామాలకు వెళ్లడంవల్ల రేషన్ తీసుకోకపోవడంతో వారికి రేషన్ కట్‌అయింది. ఈవిధంగా అనేక కారణాలవల్ల రుణమాఫీ కావడంలేదు. అందుకోసం ప్రభుత్వం ప్రత్యేకపర్పాట్లు చేసింది.కానీ దీంతో ఎంతమందికి రుణమాఫీ అవుతుందనే విషయం ఇప్పుడే చెప్పలేం. ప్రభుత్వం రుణమాఫీ చేయాలనే బలమైన సంకల్పం ఉన్నప్పటికీ మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా కనిపిస్తుంది.**



మోటె చిరంజీవి

కడుపునిండా అన్న పెట్టే రైతన్న ఇప్పుడు కడుపు మండి రోడ్డు ఎక్కుతున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా, ఏ గ్రామానికి వెళ్లినా రుణమాఫీ అనేటువంటి పదమే ఎక్కువగా వినిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం వరంగల్ వేదికగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఆగస్టు 15వ తేదీలోపు ఎంత మంది రైతులుంటే అంత మందికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆగస్టు 15వ తేదీన రూ.2లక్షల రుణమాఫీని ఖమ్మం జిల్లా వైరాలో ప్రారంభించారు. ఇక అప్పటివరకు రుణమాఫీ అవుతుందని సంతోషంలో ఉన్నటువంటి రైతన్నలకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతల్లో రైతు రుణమాఫీ చేసింది. అయినా పలు సాంకేతిక కారణాలు, రేషన్ కార్డులేదని, పాసుపుస్తకాలు లేవని, పేర్లు గల్లంతయ్యాయని, తీసుకున్న రుణం వాయిదాల ప్రకారం వడ్డీ చెల్లించిన పలువురికి రుణమాఫీ కాలేదు. చాలామంది రైతుల ఖాతాల్లో నిధులు జమకాక ఆవేదన చెందుతున్నారు. రుణమాఫీకి అన్ని అర్హతలు ఉండి కూడా అకౌంట్లో డబ్బులు పడడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మంత్రులు, వ్యవసాయ శాఖ ప్రకటించినప్పటికి రైతుల ఆశలు అడియాశలే అవుతున్నాయి. ఎందుకంటే మంత్రులు చెప్పే విషయాలకు పొంతన లేకుండా ఉండడం ఈ సమస్యకు కారణం. దాదాపు 22 లక్షల మంది రైతుల రుణఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేసిందని చెబుతున్నప్పటికీ జులై 18వ తేదీన రూ. లక్ష రుణాలు, జులై 20వ తేదీన రూ.లక్ష నుంచి లక్షన్నరలోపు రుణాల మాఫీ చేసింది. ఆగస్టు 15వ తేదీన ఈ లక్షన్నర నుంచి ఈ రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పినా చాలా మంది రైతులకు జమకాలేదు. దీంతో రైతులందరూ ఆగ్రహానికి ఎక్కడికక్కడ నిరసనలు, ధర్నాలు, చేపట్టారు. కొందరికి మాఫీ అయి, కొందరికి మాఫీ కాక మొదటి విడత నుంచి సరైన సమాచారం లేక, మాఫీ వివరాలు తెలియక ఆగమగమవుతున్నటువంటి రైతులకు మూడో విడతలోనూ అదే నిరాశ ఎదురవడంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇదిగో చేశాం, అదిగో చేసామంటూ ఆర్భాటంగా గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదంటూ అర్హత ఉన్నా ఎందుకు చేయలేదంటూ రైతన్నలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక కొన్ని గ్రామాల్లోని రైతులకు ఎవరికి కూడా రుణమాఫీ కాలేదని చెబుతుండగా, అన్ని అర్హతలున్నా కూడా రుణమాఫీ కాలేదని కొంత మంది రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక అప్పులున్న రైతుల సంఖ్య 70లక్షలుంటే రుణమాఫీ అయింది 22 లక్షల మందికి మాత్రమే. ఎస్‌ఎల్‌బిసి లెక్క ప్రకారం మాఫీకి అర్హులైనటువంటి రైతుల రుణాల మొత్తం రూ.49,500 కోట్లు అవసరం ఉండగా, తొలుత ముఖ్యమంత్రి రూ. 40 వేల కోట్లు అవసరమని తెలిపారు. ఆ తర్వాత మాఫీ కోసం కేబినెట్‌లో రూ.31వేల కోట్లు ఫైనల్‌చేసి, రుణమాఫీకి రూ. 26వేల కోట్లు బడ్జెట్‌లోపెట్టి, చివరికి మాఫీచేసింది మాత్రం రూ.17,933 కోట్లు మాత్రమే. అయితే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో బ్యాంక్ అధికారులను,వ్యవసాయ అధికారులను రైతులు అడగగా రెండు లక్షలకుపైనున్నటువంటి వాటిని రైతులు బ్యాంకులలో కట్టుకున్నట్లుయితే మీకు మాఫీ వర్తిస్తుందని చెప్పడంతో బ్యాంకులలో రూ. 2లక్షలకు పైన ఉన్నటువంటి వాటిని కూడా కట్టడం జరిగింది. ఇటువంటి రైతులకు కూడా రుణమాఫీకాలేదని వారు వాపోతున్నారు. దీంతో చివరికి బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతూ రుణమాఫీ ఎందుకు కాలేదు అంటూ బ్యాంకర్లను నిలదీస్తున్నారు. యేటా వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకుంటున్నా కాఫీ కాలేదని, పెండింగ్‌లో ఉన్నవాళ్లకి మాఫీ అయిందని కొంత మంది రైతులు బ్యాంకు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అసలేం జరిగిందో, ఏ ప్రాతిపదికన మాఫీ చేశారో తెలియని బ్యాంకర్లు జవాబుచెప్పలేక, రైతుల్ని ఏమీ అనలేక ఆపసోపాలు పడుతున్నారు. తెలంగాణలో రైతుల సంఖ్య భారీగా పెరగడం, అదే విధంగా సాగు విస్తీర్ణం కూడా భారీగా పెరగడంతో, రైతులు తీసుకున్నటువంటి పంట రుణాల మొత్తం కూడా పెరిగింది. ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టి రుణమాఫీని సీరియస్‌గా తీసుకుంది. రూ. రెండు లక్షలకు మించి రుణాలున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ తెలిపింది. ఉదాహరణకు రూ. రెండు లక్షల యాభైవేలు రుణం ఉంటే రెండు లక్షలకుపై ఉన్న యాభైవేలను బ్యాంకులో జమచేస్తే ప్రభుత్వం ఇవ్వాల్సినటువంటి రూ. రెండు లక్షలు బ్యాంకులో జమచేస్తుంది. వీరిని కలుపుకుంటే రుణమాఫీ మొత్తం మరింత పెరిగేటువంటి అవకాశం ఉంటుంది.కానీ వ్యవసాయ అధికారులకు మాత్రం డిసెంబరు 2023వరకు లోన్లు తీసుకున్నటు వంటి రైతులకు సంబంధించినటువంటి డాటా మాత్రమేవారి దగ్గర ఉంది. అదే డాటాను చూసి వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. పది నుండి 15 రోజుల వ్యవధిలో రైతులకు రుణం మాఫీ అవుతుందని తెలుపుతున్నారు. రుణమాఫీకి అన్ని అర్హతలు ఉన్న రైతుల అకౌంట్లో డబ్బులు జమ కాకపోవడానికి కొన్ని కారణాలు ఉంటున్నాయి. అవేంటంటే రేషన్‌కార్డు లేకపోవడంతో ఫ్యామిలీ నిర్ధారణ లేకపోవడం, ఆధార్ కార్డులో తప్పులు, బ్యాంకు ఆధార్ వివరాల్లో తేడాలు, పట్టాదారు పాసుపుస్తకం లేకపోవడం, అసలు వడ్డీ లెక్కల్లో తేడాల కారణంగా చాలా మందికి రుణమాఫీ కాలేదు. అయితే వీరికి న్యాయం చేయడానికి ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తుంది. ఈ మేరకు వ్యవసాయశాఖ జులై 15వ తేదీన జారీచేసిన జీవో నెంబర్ 567కు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం ఓ సర్క్యులర్‌ను జారీ చేసింది. ఇందులో ఫిర్యాదుల నమోదు పరిష్కారానికి సంబంధించినటువంటి కొన్ని మార్గదర్శకాలు, సూచనలు చేసింది. రుణమాఫీ కానీ వారి ఇంటికి వెళ్లి తప్పులను సరిచేసి, క్రాప్ లోన్ వివరాలను పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, రైతు రేషన్ కార్డు వంటి ఇతర గుర్తింపు పత్రాలను రైతుల నుంచి సేకరించి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించింది. ఒకవేళ రేషన్ కార్డు లేక కుటుంబ నిర్ధారణ కార్డు లేకపోతే మండల వ్యవసాయ అధికారి రైతుల ఇంటికి వెళ్లాలి. రైతు తెలిపినటువంటి కుటుంబ వివరాలు అప్లోడ్ చేయాలని తెలిపింది. ఇటీవల బ్యాంకర్లతో కూడా ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా కొన్ని విధి విధానాలను రూపకల్పన చేసింది. తీసుకున్నటువంటి రుణం వడ్డీ మొత్తంలో తేడా వస్తే రైతు నుంచి దరఖాస్తు తీసుకోవాలని, రుణం ఎంత తీసుకున్నారు, ఎప్పుడు తీసుకున్నారు. వడ్డీ ఎంత అయింది, అసలు వడ్డీ కలిపి మొత్తం ఎంత అనేటువంటి వివరాలను పేర్కొంటూ పోర్టల్‌లో అధికారులు అప్లోడ్ చేయాలని సూచించింది. తప్పులను సరిదిద్దమని, సంబంధిత బ్యాంకులకు వివరాలను పంపించాలని తెలిపింది. ఏదిఏమైనా రైతుల్లో కొంత గందరగోళం నెలకొన్న మాట వాస్తవం. ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చినప్పుడు అందరి ఓట్లు కావాలి కానీ రుణమాఫీ చేసేటప్పుడు రైతులందరికీ చేయాలనేటువంటి ఆలోచన లేదని రైతులువాపోతున్నారు. గతంలో రుణమాఫీ అయి, ఇప్పుడు ఎందుకు కాదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పేటువంటి విషయాలకు ఒకరికి ఒకరికి పొంతన లేకపోవడం వల్ల ఈ సమస్య మొదలైందని కొంతమంది విశ్లేషకులు భావిస్తున్నారు. మొదటి విడత రూ.లక్ష రుణమాఫీ కోసం జూన్ 18న రూ. 6098 కోట్లను, రెండో దశలో లక్షన్నర రుణాల మాఫీ కోసం రూ.6019 కోట్లను, మూడో విడతలో రెండు లక్షల రుణమాఫీ కోసం రూ. 8000 కోట్లు బ్యాంకులో వేశామని చెబుతున్నా రుణమాఫీ అయినటువంటి లబ్ధిదారులు 24 లక్షలు కూడా దాటలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. రేషన్ కార్డు లేకపోయినా రుణమాఫీ అవుతుందని జీవోలో చెప్పినాకూడా రేషన్‌కార్డును కీలకంగా తీసుకొని మాఫీ చేస్తున్నారని చెప్పడంతో అంతగందరగోళం మొదలైంది.అందరికి రేషన్‌కార్డు ఉన్నా కరోనా సమయంలో గ్రామాలకు వెళ్లడంవల్ల రేషన్ తీసుకోకపోవడంతో వారికి రేషన్ కట్ అయింది. ఈ విధంగా అనేక కారణాలవల్ల రుణమాఫీ కావడం లేదు. అందుకోసం ప్రభుత్వం ప్రత్యేకపర్పాట్లు చేసింది.కానీ దీంతో ఎంతమందికి రుణమాఫీ అవుతుందనే విషయం ఇప్పుడే చెప్పలేం. ప్రభుత్వం రుణమాఫీ చేయాల నే బలమైన సంకల్పం ఉన్నప్పటికీ మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా కనిపిస్తుంది. •



# ఎంపాక్స్ వ్యాధిపట్ల ఆందోళన అవసరమా?

డాక్టర్ టి. సేవకుమార్

కరోనా వైరస్ విధ్వంసం చూశాక ప్రపంచంలోని దేశాలన్నీ, ఏరకమైన వైరస్,ఏ దేశంలో వ్యాప్తి చెందుతున్నా ఆందోళనలను మొదలవటం సహజమైపోయింది. అంతగా కరోనా వైరస్ ప్రజల్ని భయపెట్టిందని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కరోనా వ్యాప్తి సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సరైన దిశానిర్దేశం చేయలేదన్న విమర్శలు వచ్చిన నేపథ్యంలో తర్వాత ఏదేశంలో ఏ వైరస్‌వ్యాప్తి చెందుతున్నా సత్వర స్పందన కనబడుతోంది. ఎంపాక్స్ విషయంలో అదే జరిగింది. ఎంపాక్స్‌గా పేర్కొంటున్న మంకీ ఫాక్స్ వ్యాప్తిని 2022లోనే కొన్ని దేశాలలో గుర్తించడం జరిగింది. ఇప్పటివరకు 116దేశాలలో 16వేల మందికిపైగా ఎంఫాక్స్ సోకితే అందులో కేవలం 560 మంది మాత్రమే మరణించినట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఆఫ్రికా దేశాలలో ప్రతియేటా వ్యాధి కనిపిస్తూనే ఉంది. అయితే ఇటీవల డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందడం, ఆఫ్రికా ఖండంలోని మరికొన్ని దేశాల్లో గుర్తించడం, తర్వాత ఆఫ్రికా ఖండాన్ని దాటి స్వీడన్, మనపక్క దేశం పాకిస్థాన్‌లో ఎంపాక్స్‌ను గుర్తించడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ, సభ్యదేశాలను అప్రమత్తం చేసింది. ఎంపాక్స్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. మన కేంద్రప్రభుత్వం కూడా వెంటనే స్పందించి విమానాశ్రయాలు, నౌకాశ్రయాలలోనూ నిఘా, నిరోధక చర్యలు చేపట్టింది. గతంలో మనదేశంలో 30పైగా ఎంపాక్స్ కేసులు గుర్తించడం జరిగింది. గత సంవత్సరం కేరళలో ఒక కేసును అధికారికంగా ప్రకటించడం జరిగింది. ప్రపంచంలో ఏ వ్యాధి వ్యాప్తి చెందినా తొలుత కేరళలోనే గుర్తించడం జరుగుతుంది. కేరళీయులు ప్రపంచ వ్యాప్తంగా చాలాదేశాల్లో ఉద్యోగం చేస్తుండడం, తరచూ సొంత రాష్ట్రానికి వచ్చిపోతుండటమే అందుకు కారణం. ఎంపాక్స్ అంత ప్రమాదకరమైనది ఏమీకాదు. కోతుల ద్వారా వ్యాప్తి చెందుతున్నదని తొలుత అనుకున్న తర్వాతఎలుకలు, ఉడతలు, చింపాంజీలతో కూడా వ్యాప్తి చెందుతున్నదని గుర్తించారు. ఇదొక జూనోటెక్ వ్యాధి, అంటే జంతువుల నుండి మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధి. అయితే ఇది మనుషుల నుంచి మనుషులకు కూడా వ్యాప్తి చెందుతుంది. అందువలనే వ్యాప్తి చెందుతున్న దేశాలలో ఆందోళన మొదలైంది. ముందస్తు నివారణ చర్యలను చేపట్టాయి. ఎంపాక్స్ కలిగిన జంతువులు, మనుషులద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. వైరస్‌సోకిన జంతువుల,మనుషుల మలమూత్రాలలో, లాలాజలం ఇతర శరీర ద్రవాలలో వైరస్ ఉంటుంది. శరీర చర్మంలో గాయాలు ఉన్న,నోరు ముక్కు కళ్లు వంటి ప్రాంతాలలోని మ్యూకస్ మెంబ్రేన్‌పైన పడినా వైరస్ శరీరంలో తేలికగా ప్రవేశిస్తుంది. వైరస్ శరీరంలోకి ప్రవేశించి వారందరిలోనూ లక్షణాలు బయటపడవు. కొద్ది మందిలో మాత్రమేలక్షణాలు బయటపడతాయి.వీరిలోకూడా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవృద్ధులు,చిన్నపిల్లలు, మధుమేహం, కేన్సర్‌బారినపడిన వారిలో లక్షణాలు బయటపడతాయి. ఈలక్షణాలు బయటపడడానికి ఏడురోజుల నుండి 14రోజుల సమయం పడుతుంది.లక్షణాల విషయానికి వస్తే జ్వరం,ఒళ్లునొప్పులు, గొంతు నొప్పి, లింపు గ్రంథాల వాపు వంటి లక్షణాలు ఉంటాయి. చర్మం మీద దద్దుర్లు వస్తాయి. తర్వాత పొక్కులుగా మారతాయి. వీటిలో పస్ ఉంటుంది. అవి తర్వాత మచ్చలుగా ఏర్పడతాయి. ఎంపాక్స్‌ను ఆర్టిపిసిఆర్ పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చును. ఎంపాక్స్‌కు ప్రత్యేకమైన చికిత్స ఏదీ లేదు. లక్షణాలకు అనుగుణంగా చికిత్స చేయడమే. ప్రజలు కూడా చైతన్యవంతులు కావాలి. •

# ప్రజావాక్కు



### శిశు సంరక్షణ నిలయాలు ఏర్పాటు చేయాలి

దక్షిణ భారతదేశంలో బొగ్గు గనులు ఉన్న ఏకైక సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్నది. ఇంధనం విద్యుత్‌కు అవసరమయ్యే బొగ్గునుసరఫరా చేస్తుంది. సంస్థపరంగా, ఇతరత్రా దాదాపు రెండువేలకుపైగా మహిళా ఉద్యోగులు పనిచేస్తున్నారు. కానీ మహిళలకు ప్రత్యేకంగా అవసరమయ్యే విశ్రాంతిగదులు శిశుసంరక్షణ నిలయాలు కల్పించబడలేదు. ఫలితంగా వారు చాలా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా శిశుసంరక్షణ నిలయాలు లేకపోవడం వలన పిల్లలఆలనా పాలనా కోసం పరితపిస్తూ తల్లడిల్లిపోతుంటారు. మరోపక్క విధులకు న్యాయం చేయలేకపోతున్నామని మనోవేదనకు గురవుతున్నారు. ఫ్యాక్టరీ మైన్స్ చట్టాలు మహిళలకు ప్రత్యేకంగా విశ్రాంతి శిశు సంరక్షణ నిలయాలు ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### అర్హులకు అందని రుణమాఫీ

బాగా డబ్బు ఉన్న మోతుబరి రైతులకి తమ పార్టీకి సానుభూతి పరులైన రైతులకి అసలు రైతులే కాని మోసగాళ్లకి రుణమాఫీ చేసి సన్నకారు రైతులని నిర్లక్ష్యం చేసిన పార్టీ ఒకటయితే రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామని చెప్పి వందలాది మందిరైతుల మరణాలకు కారణమైన పార్టీ మరొకటి. ఇలాంటి పార్టీలకి చెందిన నాయకులు ఇప్పుడు రైతులపై ప్రేమను ఒలకపోస్తూ వారికోసంఆందోళనలు,ధర్నాలు చేయడానికి సిద్ధపడుతున్నారు.విడతలవారీగా అర్హులందరికి కచ్చితంగా రుణమాఫీ చేసి తీరుతామని ఎంతగా చెబుతున్నా వినకుండా ప్రభుత్వంపై ఒంటికాలుపై లేస్తున్నారు. పరిస్థితిని చిలికి చిలికి గాలివానలా మారుస్తున్నారు.

-ఎం.ఎస్‌శర్మ,హైదరాబాద్

### హైడ్రా నిర్ణయం సరైందే

హైడ్రా వారు హైదరాబాద్‌లో చేపడుతున్న చర్యలు స్వాగతించవలసిందే. కాకతీయుల కాలం నాటి సంస్కృతిని కాపాడవలసిందే. ఇతర జిల్లాలకు కూడా దాని విస్తరణ జరగాలి. తెలంగాణలోనే ఒక్కొక్క చెరువు 29 ఎకరాలలో విస్తరించే అపురూప రాష్ట్రం దానికి ప్రజల నుండి కూడా మంచి స్పందన వస్తుండడం మంచి పరిణామం.

-భారత అవినాష్, జనగామ

### ఆస్పత్రుల బాగోతం

చేయని వైద్యాలకు కూడా భారీ బిల్లులు వేసే ప్రైవేట్ ఆస్పత్రుల తీరు మళ్లీ గుట్టు రట్టయింది. సిఎం రిలీఫ్ ఫండ్‌నీ కూడా కొన్ని ఆస్పత్రుల వారు పక్కదారి పట్టించడం దారుణం. పేద వ్యక్తి ఆపదలో తీవ్ర అస్వస్థతకు గురైతే వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్‌అందిస్తారు. ఇది ఎంతో గొప్పపథకం.పార్టీలకు అతీతంగా అందరికీ ఇది ఎంతోఉపయోగకరంగా ఉంది. కానీ నేడు దాన్ని కూడా పక్కదారి పట్టించడం హేయం. కొందరు కార్పొరేట్ ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై వైద్యం చేయకుండా బిల్లులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఆ ఆస్పత్రుల మీద కేసులు నమోదు చేయాలి.అలాగే ఇన్సూరెన్స్ ఉన్నవారికి అవసరంఉన్నా లేకున్నా అన్నీ టెస్టులు చేసి భారీ బిల్లులు వసూలు చేసే కార్పొరేట్ ఆస్పత్రుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి.

-శిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### కఠిన శిక్షలు విధించాలి

ప్రజానాయకులు, అభిమానులను అలరించే నటులు చేస్తున్న నాటకాలు అరాచకాలు చూస్తుంటే ప్రజలు ఎంత మోసపోతున్నారో అభిమానులు ఎంత కలవరపడుతున్నారో ఈ హైడ్రా వ్యవహారంతో తేలిపోయింది. అసలు వీళ్లని ఎందుకు గౌరవించాలో తెలియడం లేదు. అడ్డగోలుగా ఆక్రమణలు చేసి విపరీత ముంపులకు దారితీసి ఎంతో మంది పేద కింది, మధ్యతరగతి కుటుంబాలను చెల్లాచెదురు చేసిన ఈ కబ్జాదార్లను కఠినంగా శిక్షించాలి. ఇన్నాళ్లు కొల్లగొట్టిన డబ్బుతో పాటు క్రిమినల్ శిక్షలు అంటే దీర్ఘకాలిక జైలు శిక్షలు విధించాలి. ఈవిషయాలలో ఎవ్వరూ వారికి మోరల్ సపోర్టు గాని, రాజకీయం గాని చేయకూడదు. అలాచేస్తే కచ్చితంగా అన్యాయానికి అక్రమాలకి కొమ్ముకాసిన వారే అవుతారు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ఇక్కడి పరిస్థితులు అలానే ఉన్నాయి

మధ్యతరగతి, పేద ప్రజలు, యువత, మహిళలు, రైతులు వివిధ వర్గాలవారు ఎన్నోసమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారిని చాలా ఇబ్బందులు పెడుతోంది. రూపాయి విలువ పతనం,ద్రవ్యోల్బణం,విద్వేష రాజకీయాలు,ఘరానా మోసగాళ్లు, బ్యాంకు దోపిడీలు, నిరుద్యోగం, నిరంకుశత్వం ఇంకా అనేక సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. తమకు మంచి రోజులు వస్తాయని ఎదురు చూస్తున్నారు. అయితే వారి ఓపిక, సహనం నశించి ప్రభుత్వంపై తిరగబడితే ఏమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# దేశాభివృద్ధిలో మధ్యతరగతి ప్రజల పాత్ర



ఐ.ప్రసాదరావు

దేశానికి ప్రధాన చోదక శక్తి మధ్యతరగతి ప్రజలు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా, ఇటు కేంద్ర ప్రభుత్వం కానీ, అటు రాష్ట్ర ప్రభుత్వం కానీ పట్టించుకోని సుమారు 45 శాతం జనాభా ఉన్న పెద్ద సమూహం ఈ మధ్యతరగతి ప్రజలు. పేదలకు పథకాలు, ధనవంతులకు రాయితీలు కుమ్మరించే ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యతరగతి వారికి చేసే పనులు ఏమిటో, చేపట్టిన చర్యలు ఏమిటో ఇకనైనా స్పష్టంగా చెప్పాలి. ఓట్లు రాబట్టుకునే విధంగా కులాల వారిగా పథకాలు ప్రకటించడం తప్ప, వాస్తవానికి ఈ వర్గ ప్రజలకు విద్యవైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. నేటి భారతీయ సమాజంలో పేదవారు అని చెప్పుకోలేక అలాగని ధనికులం అని చెప్పుకోలేక త్రిశంకు స్వర్గంలో వేళాడుతున్న కోట్లాది మంది మధ్యతరగతి ప్రజల సాధక బాధకాలు చెప్పుకోలేనివి. సగటున నెలకు 15వేల నుంచి 60వేల రూపాయలు సంపాదించే వర్గాన్ని మధ్యతరగతి ప్రజలుగా పరిగణిస్తే వీరి ఆదాయం కేవలం నలుగురు సభ్యులతో ఓ సాధారణ జీవితాన్ని గడపవచ్చు.కానీ 1990 తరువాత దేశంలో అమలులోకి వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు వలన ఈ మధ్య తరగతి ప్రజలు తమ సంపాదనలో నూటికి 60 శాతంపైబడి కేవలం విద్య, వైద్యం కోసం వెచ్చించడం జరుగుతుంది. దీంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ముఖ్యంగా రైతులు, సామాన్య కార్మికులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అసంఘటిత కార్మికులు వంటి వారు ఈ కోవలోకి వస్తారు. జీవితాంతం తరతరాలుగా ప్రభుత్వాలకు పన్నులు చెల్లించేవర్గం కూడా ఈ మధ్యతరగతి ప్రజలే. అంతేకాకుండా పన్నుపోటుకు (ఇన్‌కం టాక్స్, జిఎస్టీ వంటి బాధితులు) గురయ్యేవారు కూడా ఎక్కువగా ఈ మధ్యతరగతి ప్రజలే. అదే సమయంలో దేశంలో వివిధ రంగాల్లో వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తూ దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో కీలకపాత్రధారులు వీరే. ఎంతో శ్రమించి వీరి పిల్లలను చదివించి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి దేశానికి మంచి పౌరులను అందించే తరగతి. ఆ మాటకొస్తే ఇతర దేశాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొంది మనదేశానికి రెమిడెన్స్ ఎక్కువ మొత్తంలో విదేశీ మారకద్రవ్యం సమకూర్చేవారు ఈ మధ్యతరగతి కుటుంబ సభ్యులే. మరి ఇటువంటి సేవలు అందిస్తున్న మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వాలు ఇకనైనా సరైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ముఖ్యంగా పన్నులు నుంచి కొంతమేరకు ఉపశమనం కల్పించాలి. విద్య,వైద్యం



ఉచితంగా కేజి నుంచి పిజి వరకు చదువు అందించాలి. నాణ్యమైన విద్య, వైద్యం ప్రభుత్వాలు సమకూర్చాలి. దేశాన్ని అభివృద్ధి పరుస్తామని ప్రతీ సంవత్సరం లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రోత్సాహకాలు ధనవంతులకు అందించే ప్రభుత్వాలు మధ్యతరగతి ప్రజలను ఉపేక్షించడం సరైనది కాదు. దేశంలో అత్యధిక కొనుగోలు శక్తిని కలిగిన సమూహం కూడా మధ్యతరగతి ప్రజలే. సెల్‌ఫోన్ కొనుగోలులో,మోటార్ సైకిల్, కారు వంటివి, ఎసిలు, ఫ్రిజ్, టీవీలు, కంప్యూటర్ల వంటివి కొనేవారిలో ఎక్కువగా మధ్యతరగతి ప్రజలున్నారు. ప్రపంచంలో ఎక్కువ దేశాలు భారత్‌తో వర్తక వాణిజ్య ఆర్థిక సంబంధాలు పెట్టుకోవడానికి తహతహలాడటానికి ప్రధాన కారణం మధ్యతరగతి ప్రజలు ఉండటం వల్లనే అని గ్రహించాలి. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన విద్యవైద్యం అందించాలి. చదువుకున్న వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. ఒకేషనల్ కోర్సులు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఎంట్రీ, కంప్యూటర్, ఐటిఐ, పోలిటెక్నిక్, సేవారంగం, వ్యవసాయ పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యంఇవ్వాలి. పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి.కేవలం కొన్ని నగరాల్లో, పట్టణాల్లోనే పారిశ్రామీకరణ జరిగే విధానానికి స్వస్తి చెప్పాలి. నూతన విద్యా విధానంలో 'స్టెమ్' సబ్జెక్టులతో పాటు సామాజిక శాస్త్రాలకు ప్రాధాన్యత కల్పించాలి. విద్యా,వైద్య రంగంలో ఖాళీ పోస్టులు భర్తీకి చర్యలు చేపట్టాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి. మన పాలకులు భారత్ త్వరలో అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా మారబోతుంది అని చెబుతున్నా, సెన్సెక్స్ నిఫ్టీ సూచికలు లక్ష పాయింట్లు చేరినా మన అభివృద్ధి మాత్రం 'నేతి బీరకాయలో నేయ్య' ఉన్నట్లే ఉంటుంది. దీనికి నిదర్శనం ప్రస్తుతం మనం 'మానవ అభివృద్ధి సూచికలో 134వస్థానంలో ఉండటమే ప్రత్యక్ష సాక్ష్యం. కావున జిడిపి, జిఎస్టీ, స్టాక్ మార్కెట్ సెన్సెక్స్ సూచీలు చూసి మురిసిపోరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే మధ్యతరగతి ప్రజల అభివృద్ధి మీదనే దేశ వాస్తవ అభివృద్ధి ఆధారపడి ఉంది అని గ్రహించాలి. ముఖ్యంగా 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలంటే మధ్యతరగతి ప్రజల అభివృద్ధి మీదనే ఆధారపడి ఉంది అని పాలకులు గ్రహించాలి. వారి సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ఇకనైనా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అమలు చేయాలి. మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచే ధరలు పెరుగుదల, పన్నుపోటు, విద్యావైద్య ఖర్చులు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. మినిమం బ్యాంకు బ్యాలెన్స్‌లేదు అని వేసే పెనాల్టీలు,లెక్కకు మించి ఎక్కువ సార్లు ఏటియం వాడారని వేసే వాతలు కూడా మధ్యతరగతి ప్రజల మీదే అని వాస్తవాన్ని గుర్తించి, ఉపసంహరణ దిశగా చర్యలుచేపట్టాలి. అదే సమయంలో రుణాలు ఎగ్గొట్టే బడాబాబులపై సానుభూతి తగ్గించే చర్యలు చేపట్టాలి. లేకపోతే దేశానికి పెనుసవాలుగా భవిష్యత్తు మారుతుంది. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



## ఏలేశ్వరం ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏలేశ్వరం గురుకులంలో విద్యార్థినులకు అస్వస్థతపై ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఆరా మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కు ఆదేశం కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ రోజు ఉదయం నుంచి కడుపు నొప్పి విరేచనా లతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థి తులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరంఒ ఆసుపత్రికి స్పెషలి స్టులను పంపిం చాలన్నారు. గురు కులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, తాగు నీరు పరీక్షలు చేయించాలని స్పష్టం చేశారు.



## పార్టీ పట్టించుకోవడం లేదు జనసేనలోకి వెళ్తున్నానని ప్రచారం చేస్తున్నారు

**- మాజీ మంత్రి బాలినేని కీలక వ్యాఖ్యలు**

**ఒంగోలు, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీలో రెబల్. పార్టీని డైరెక్టుగా కామెంట్ చేయడమే కాదు. పార్టీ తప్పులను ఓపెన్‌గా చెప్తుంటారు బాలినేని. ఒంగోలులో ఓటమి తరువాత బాలినేని పార్టీ మారతారని ఆయన జనసేనలోకి వెళ్తున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది. వైసీపీలో ఎన్నికల ముందు నుండే అంటీముటనట్లుగా ఉంటున్న బాలినేని ఇప్పుడు పార్టీ మార్పు ఖాయమన్నది ఆ ప్రచార సారాంశము. అయితే పార్టీ మార్పుపై మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో తనను కలిసిన విలేకర్లతో ఆయన ఈ విధంగా స్పందించారు. ఈవీఎంలపై తాను చేస్తున్న పోరాటానికి కనీసం పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. పార్టీకి చెబుదామంటే కనీసం వినే పరిస్థితుల్లో లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేశానని అన్నారు. అయినా ఎవరు తనవైపు చూడటం లేదన్నారు. తాను జనసేనలోకి వెళ్తున్నానని చేస్తున్నారని, బహుశ జనసేనలోకి వెళ్ళకుండా ఉండేందుకు కూడా తనపై ఇలా ఆరోపణలు చేస్తున్నారేమోనని బాలినేని వ్యాఖ్యానించారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు. నేను ప్రజలకు సేవకుడినని, ప్రకాశం జిల్లా ప్రజలు నా వెన్నంటి ఉండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారి కోసం ఏమి చేయడానికైనా తాను సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు.

# జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు:మంత్రి గొట్టిపాటి

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వపాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో డిస్కంల అప్పుడు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లఓ ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పుడు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కాని నడవలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసిపి ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వాటి పని తీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంల ఏ నుంచి బీ, సీ ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తు చేశారు రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు.



రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో ఏ రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజనసమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని సవాళ్లు మనకు కొత్తమేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయడంలో చంద్రబాబు నాయుడు కు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్ట నున్నట్లు స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన మా పనికి తగ్గ ఫలితాలు రాను న్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ప్రజల మీద అధిక బారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## కానిస్టేబుల్ పోస్టులకు త్వరలో దేహదారుఢ్య పరీక్షల షెడ్యూల్!

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం హయాంలో అర్ధవంతంగా ఆగి పోయిన కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుం దుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తుంది. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి కోర్టులో కొన్ని కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటిపై న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని తదుపరి కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే డీజేపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, పోలీసు నియామక మండలి చైర్మన్ పీహెచ్‌డీ రామకృష్ణ సమీక్షలు నిర్వహించారు. ఆగస్టు నెలాఖరులోగా నియామక ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా ఈ పరీక్షకు 458219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవి 5న ఈ ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95209 మంది అభ్యర్థులు ఎంపిక య్యారు. అర్హత సాధించిన వారిలో 77876 మంది పురుషులు, 17332 మంది మహిళలు ఉన్నా రు. వీరికి అదే ఏడాది 13 నుంచి 20వ తేదీ వరకూ ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులు నిర్వ హించాల్సి ఉంది. ఈ మేరకు హాల్ టికెట్లు కూడా జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల ఆగిపోయింది. ఆ ఎన్నికలైపోయాక కూడా నియామక ప్రక్రియ కొనసాగించలేదు. ఇక అప్పటి నుంచి ఈ పోస్టుల భర్తీ గురించి పట్టించుకున్నా నాథుడే లేడు ఇటీవల అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం ఆ నియామక ప్రక్రియ కొనసాగింపు బాధ్యత తీసుకుంది.

ప్రిలిమినరీ పరీక్ష అనంతరం తదుపరి దశకు ఎంపికైన 95208 మంది అభ్యర్థులకు రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి.

నోటిఫికేషన్ జారీ కంటే రెండేళ్ల ముందు నుంచే అభ్యర్థులు కోటి ఆశలతో ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

## ఇసిని కలిసిన వైఎస్సార్సీ బృందం

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారిని కలిసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం ఏపీ సీఈవోను కలిసిన టీమ్‌లో మాజీ మంత్రులు అంబటి రాంబాబు మెరుగ నాగార్జున ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితర నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మే 13న తేదీన ఎన్నికలు జరిగితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కూటమి గెలుపు షాక్ ఇచ్చింది . మొదట నమ్మలేకపోయాం అన్నారు. అయితే ఓట్ ఫర్ డెమాక్రసీ అనే సంస్థ పోలింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేసింది. భారత ఎన్నికల సంఘం ఈ అనుమానాలు నివృత్తి చేయాలన్నారు. ఏ లోపం లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పాల్సిన బాధ్యత ఈసీకి ఉందన్న ఆయన ఎన్నికలయ్యాక ఏపీలో 68.12 శాతం పోలింగ్ పూర్తి అయిందని ఈసీ చెప్పింది. తర్వాత 76.5 శాతానికి పెరిగింది. ఫైనల్‌గా 80.66 శాతంగా ప్రకటించారు. కౌంటింగ్ సమయంలో 82 శాతం పోలింగ్ జరిగినట్లుగా ఈసీ చెప్పిందన్నారు.

## సెప్టెంబర్ 13న అన్నా క్యాంటిన్ ప్రారంభం త్వరలో టిడ్కో గృహాలు: కమిషనర్ ఎం.రమేష్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తనకు అవకాశం ఉ న్నంత వరకు కృషి చేసానని పొన్నూరు మున్సిపాలిటికి బదిలి అయిన కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లా డుతూ తన 3 సంవత్సరాల పరిపాలనలో నాయకుల సహకారంతో సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెల 13న శ్రీకాళహస్తిలోని జయరామారావు పార్కు వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్లను పునఃప్రారంభానికి సిద్ధం చేసినట్లు వివరించారు. అలాగే రాజీవ్‌నగర్ వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను త్వరలోనే లబ్దిదారులకు అందించుటకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గత ఐదేళ్ళుగా ఆగిన టిడ్కో గృహాలకు సంబంధించి తుది మెరుగులు దిద్దుతున్నామన్నారు. 2017లో ఆరువేల గృహాలు మంజూరు కాగా వివిధ సాంకేతిక కారణాలతో 2వేల గృహాలు రద్దు అయినట్లు



కమిషనర్ వివరించారు. మిగిలిన 4వేల ఇళ్ళ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. అక్కడ మంచినీటి సదుపాయం, గృహాల ప్యాచ్ వర్కులు కాంట్రాక్టర్ చేపట్టారన్నారు.

**రెండు సార్లు పని చేసే భాగ్యం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తనకు శివయ్య రెండు సార్లు పని చేసే భాగ్యం కల్గించారన్నారు. ఇక్కడ పని చేయటం ఓ తీయని అనుభూతి అన్నారు. పట్టణ ప్రజలతో పాటు శివయ్య సేవకు అవకాశం లభించిందన్నారు. తాను 2017నుంచి 2019 వరకు శాసనసభ్యుడు బబొజ్జల గోపాలకృష్ణారెడ్డిగా ఉన్నపుడు పని చేసా నన్నారు. అప్పటిలో అమృతపథకంలో స్వర్ణముఖి నదిలో ఎస్‌టిపి నిర్మాణం చేపట్టామన్నారు. అది 80శాతం పూర్తి కావచ్చిందని వివరించారు. ఎంతో కాలంగా శ్రీకాళహస్తి ప్రజలు హిందూశ్మశానం లేక ఇబ్బందులు పడుతుంటే స్వర్ణముఖి నదిలో 13 ఎకరాలను రెవెన్యూ అధికారులు కేటాయించగా దానికి ప్రహరి గోడ నిర్మించామన్నారు. ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు.

**కొత్త ప్రణాళికలకు రూపకల్పన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన మున్సిపాలిటి అభివృద్ధికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో కొత్త ప్రణాళికలు రూపొంచినట్లు కమిషనర్ రమేష్‌బాబు వివరించారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో కాళీయమర్ధనుడికి అభిషేకం



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో గోకులాష్టమి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ వద్దఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో కాళీయమర్ధన కృష్ణుడి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపునీళ్ళు, కొబ్బరిజలంతో విశేష అభిషేకం చేశారు. అనంతరం అన్నప్రసాదాలను నివేదించి భక్తులకు పంపిణీ చేశారు. తిరుమల యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టి సంంప్రదాయంగా పాల్గొన్నారు.

**-వేడుకగా కృష్ణాష్టమి ఆస్థానం:** కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి తిరుమలేశుని ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో ఈ ఆస్థానం నిర్వహించారు. బంగారుసర్వభూపాల వాహ నంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పించారు.

ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. ద్వాద శారాధనంతో ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్ర మంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, విఎస్ఒ అల్లంసురేంద్ర అర్చకులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించుకుందాం.. సంస్కృతిని కాపాడుకుందాం..

**- గోపూజలో టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపులైన గోవులను రక్షించి, సనాతన హైందవ దర్మాన్ని కాపాడుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. మంగళవారం టిటిడిలో గోకులాష్టమి సంద ర్భంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో గోపూజ మహోత్సవం జరిగింది. తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డితో కలసి ఇఒ ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. గోవును హిందువులు గోమాతగా పూజిస్తున్నారన్నారు. గోశాలలో పశువుల షెడ్లవద్ద ఉంచిన బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పించిందన్నారు. గోవును పూజించడం వల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగాఉంటుందన్నారు. ఇక్కడ గోవులకు పూజలు చేసి, దాణా తినిపించారు.

## అందరికీ శుభాలు కలగాలి : విశ్రాంత సిజెఐ జస్టిస్‌రమణ



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలం దరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. మంగళవారం ఉద యం కుటుంబంతో కలసి ఆయన ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.

టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయవాడలో 29న గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు

**తెలుగు భాషా పరిరక్షణపై జాతీయ స్థాయి కవి సమ్మేళనం**

**గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం**

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** నవ్యాంధ్ర రచయితల సంఘం సారధ్యంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతివేడుకలు ఆగస్టు 29 గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగనున్నాయి. తెలుగు భాషా పరిరక్షణమై జాతీయ స్థాయి కవి సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం వుంటుంది. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ సభాధ్యక్షత వహించే ఈ వేడుకలకు ఎన్టీఆర్ లిటరేచర్ వెబ్సైట్ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆంధ్రప్రభ సంపాదకులు వైయస్సార్ శర్మ, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవి శంకర్, సాహితీవేత్త జెల్ది విద్యాధరరావు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కాంతికృష్ణ శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, సంఘసేవకులు కె.శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారు. కవి సమ్మేళనం కార్యక్రమం కోసం 9246415150 నెంబరులో సంప్రదించవచ్చు.

## పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డులు

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29వ తేదీన పురస్కరించుకుని 20243-24 విద్యా సంవత్సరంలో పాఠశాలక్రీడాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లాకు 5 చొప్పున మొత్తం 130 పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవర్డాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు వి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పాఠశాలలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ క్రీడా దినోత్సవం రోజున అన్ని పాఠశాలలో క్రీడా దినోత్సవం రోజున క్రిడల యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలని అదేవిధంగా క్రీడా ప్రతిభ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు రాజకీయ ప్రముఖుల చేతుల మీదగా అవార్డు సాధించిన పాఠశాల లను గౌరవించాలని జిల్లా విద్యాశాఖ అధికారు లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో 1040 పాయింట్లతో మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ మెయిన్ కడప వారికి ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ హై స్కూల్ , నున్న ఎన్టీఆర్ జిల్లా 1008 పాయింట్లతో రెండవ స్థానం, ఏ ఎం జి హై స్కూల్ చిలకలూరి పేట 963 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు.

## సిఐ క్షమాపణకు ఎమ్మెల్యే జెసి పట్టు

**అక్రమ ఇసుక రవాణాపై ఇరువురి మధ్య వాగ్వాదం**

**వర్షంలోనూ ఆగని ఎమ్మెల్యే నిరసన**



వర్షంలో తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

**తాడిపత్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో కఠినంగా వ్యవహరించాలన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి ఆదేశాలను సీఐ లక్ష్మికాంత్‌రెడ్డి ధిక్కరించడంపై మంగళవారం తాడిపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి సీఐ లక్ష్మికాంత్‌రెడ్డిని ఆదేశించడం, నీవు చెబితే వినాలా అంటూ సీఐ సమాధానం చెప్పడంతో ఇరువురి మధ్య ఫోన్‌లో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యే తన అనుచరులతో కలసి కడపరోడ్డులోని రూరల్ పోలీసు స్టేషన్ వద్దకు తరలివచ్చారు. పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన అనుచరులు సీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ సీఐ డౌన్ డౌన్ అంటూ వర్షంలో తడుస్తూనే ఆందోళన చేపట్టారు. డీఎస్పీ జనార్ధన్‌నాయుడు, పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు నచ్చచెప్పినా, ఎస్పీ జగదీష్‌తో ఫోన్‌లో మాట్లాడించినా ఎమ్మెల్యే ససేమిరా అంటూ దాదాపు నాలుగున్నర గంటలపాటు నిరసనలో పాల్గొన్నారు.

భారీగా ట్రాఫిక్ స్థంబించి పోవడంతో సీఐ లక్ష్మికాంత్‌రెడ్డితో పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడించారు.

డీఎస్పీ ఫోన్ ద్వారా వీడియో కాల్ చేయించి సీఐతో క్షమాపణ చెప్పించడంతో ఎమ్మెల్యే ఆందోళన విరమించారు.

## గోవిందుని మహాద్వార గోపురానికి రంగులు

**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి :** ఏడు కొండల వేంకటేశ్వరునికి అక్టోబర్‌లో జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలకు తిరుమల ముస్తాబవుతోంది. ఇందులో బాగంగా ఆలయం మహ ద్వారం గోపురానికి రంగులు వేసే పనిలో కార్మికులు నిమ గ్నమయ్యారు. గోపురాలకు రంగులు వేయడం, విద్యుద్దీ పాలంకరణలు చేయడం వంటివి భక్తితో జరగాలి. కార్మికులు అత్యంత జాగ్రత్తతతో గోపురాలకు రంగులు వేసే పని మంగళ వారం మొదలు పెట్టారు. ఆలయ మాఢవీధుల్లో రంగురంగుల రంగవల్లులు, గ్యాలరీలు అలంకరణ, వాహనమండపం పరిసరాల్లో రంగువల్లులు తీర్చిదిద్దడం వంటివి చేయనున్నారు.

**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e- Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | ECV amount in Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No: 16,18, 20/GEN/ 24 - 25/ TO, Dated : -08-2024 | Construction of Commissioners Camp Office, Construction of School Building and Toilets & Providing CC Road and UDS Replacement | 3 Works | 228.93 |
| Total | | 3 Works | 228.93 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e- Procurement market place : https://tender.apeprocurement. gov.in

**Sd/- Commissioner**
Municipal Corporation, Tirupati.

# ఉల్లి ఘాటు.... టమోటా చీప్పు

## 50కి నాలుగైదు కిలోల టమోటా - ఉల్లి కిలో అరవై.. డబ్బయి



ప్రభాతవార్త నరసాపురం : టమోటా రైతుకు మళ్లీ కన్నీళ్లు మొదలయ్యాయి. పండిన పంటను అమ్ముకోవడానికి నానా కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలో టమోటా ధరదారుణంగా పడిపోయింది. 50 కి మూడు కిలోలు కొన్ని సెంటర్లలో ఐదు కిలోలు ఇస్తున్నారు. ఏపీలో మాత్రం చాలా నగరాల్లో ఇంకా కిలో టమోటా 30 40 అమ్మి దోచుకుంటున్నారు. రైతు బజార్లో సైతం యిక్కడ కిలో 30 లోపు లేనేలేదు. మెయిన్ మార్కెట్లో 40 వరకు గుంజుతున్నారు. టమోటా రైతులు లబోదిబోమ్మంటే ఉల్లి రైతులు కమిషన్ దారులు ఉల్లిని నిలవ చేసిన వారు మాత్రం చాలా హ్యాపీగా ఉన్నారు. రాబోయేవి వినాయక చవితి దసరా కార్తీకమాసం పండుగలు కావడం వల్ల ఉల్లి ధర బాగా పెరుగుతుందని



చెబుతున్నారు. ప్రస్తుతం 60 కి 70 కి దొరుకుతున్న రాబోయే సీజన్లో మాత్రం 100 క్రాస్ చేస్తుందని చెబుతున్నారు . గతంలో ఉల్లి ధర 200 టచ్ అయిన విషయం తెలిసిందే. టమోటా కూడా అలాగే పెరిగిన ఎంతో కాలం నిలవలేదు. ప్రస్తుత పరిస్థితిలో టమోటా కు మాత్రం బ్యాడ్ టైం నడుస్తోంది. ఉల్లికి ధరలో ఘాటు పెరిగింది .

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# సమస్యలు పరిష్కారం తో ప్రజలకు చేరువవ్వాలి కలెక్టర్ నాగరాణి



భీమవరం ఆగస్టు 27 ప్రభతవార్త :ప్రజా సమస్యల పరిష్కారంతో ప్రజలకు చేరువవ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులకు సూచించారులి మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల జిల్లా అధికారులతో మీకోసం పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు అర్జీదారుని సమస్యను మేలైన రీతిలో పరిష్కరించి వారికి చేరువకావాలన్నారు. అర్జీదారులకు మనం చేయగలిగే స్థితిలో ఉన్నామని ఇది ఎల్లప్పుడూ గుర్తించుకోవాలన్నారు. ఎంతోమందికి రాని అవకాశం మనకు ప్రభుత్వ ఉద్యోగం ద్వారా కలిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల సంక్షేమానికి పాటుపడాలన్నారు. ప్రభుత్వం పిజిఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి సాధించిందని, సకాలంలో స్పందించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలో పేర్కొన్న అంశంలోని ప్రాధాన్యతను బట్టి ఒక్కొక్క అర్జీకి ఒక్కొక్క సమయం ఉంటుందని, అది 24 గంటల నుండి 120 రోజుల లోపుగా పరిష్కరించేందుకు ఆన్లైన్ లోనో షెడ్యూల్ సమయం నిర్ణయించి ఉంటుందన్నారు. అలా అని చివరి నిమిషం వరకు వేచి చూసే ధోరణి ఉండకూడదన్నారు. మరి ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లో నిర్ణీత గడువు దాటకూడదని, నిర్ణీత గడువు దాటితే చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, ఏదైనా అదనపు సమాచారం అవసరమైతే అర్జీదారులని ఫోన్లో సంప్రదించి మాట్లాడాలన్నారు. కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ పోతాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అర్జీదారునితో పరిష్కార మార్గాన్ని చర్చించడం, ఎంత సమయం పడుతుందో తెలియజేయడం వంటివి కూడా అర్జీదారునికి మరింత నమ్మకాన్ని చేకూరుస్తాయి ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. తొలుత పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారానికి అనుసరించాల్సిన మార్గదర్శకలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి డా.కె.సి.హెచ్ అప్పారావు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరాం ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, పిడి డిఆర్డిఏ ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, డ్వామా పిడి ఎం.ప్రభాకర్ రావు, డి.ఎం అండ్ హెచ్.ఓ డి.మహేశ్వరరావు, ఐ సి డి ఎస్ పి.డి బి.సుజాత రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె. శోభారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప రాణి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, మున్సిపల్ కమిషనర్లు కె.రామచంద్రారెడ్డి, బి.వి రమణ, డి.వి సారథి, ఎం.కృష్ణమోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి...

## - రైస్ మిల్లు, రైతు సేవాకేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి. దాత్రిరెడ్డి...



ఏలూరు ప్రభాతవార్త ,:.ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సిద్దంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో రైతు సేవా కేంద్రాన్ని, చేబ్రోలులో ప్రాధమిక వ్యవసాయ సహకార సొసైటీని, నాచుకుంటలోని గాయిత్రి ట్రేడర్స్ రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పరిశీలించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వసతులు, ఏర్పాట్లను అధికారులతో ఆమె సమీక్షించారు. గాయిత్రి రైస్ మిల్లు స్టోరేజ్ కెపాసిటీ, తేమ శాతం కొలిచే యంత్రాలను, బ్లెండింగ్ మిషన్ పనితీరు, అందుబాటులో గోనెసంచుల నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రైస్ మిల్లులో 70 వేల గోనె సంచులు అందుబాటులో ఉండగా వాటన్నింటిని ధాన్యం కొనుగోలుకు అనువుగా ఉండేటట్లు చూడాలన్నారు. బ్యాంక్ గ్యారంటీని సిద్దం చేసుకోవాలని రైస్ మిల్లు యాజమాన్యానికి జెసి ఆదేశించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని పరిశీలించి అక్కడ వున్న రైతులతో ధాన్యం కొనుగోలు విషయంపై చర్చించారు. ముందుగా మినీ మిల్లర్లు తేమ శాతాన్ని పరిశీలించుకోవాలని చెప్పారు. సొసైటీని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కంప్యూటరీకరణ తీరును పరిశీలించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కార్యకలాపాలకు సంబంధించి సొసైటీ అధికారులు, సిబ్బందితో ఆమె సమీక్షించారు. అనంతరం ఉంగుటూరు తహాశీల్దారు కార్యాలయాన్ని జెసి ధాత్రిరెడ్డి సందర్శించారు.



## అభివృద్ధికి వంద రోజుల ప్రణాళికు నిర్దేశించిన సమయంలో గా పూర్తి చేయాలి

ఏలూరు, ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని శాఖల అధికారులు 100 రోజుల ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాల సాధన పూర్తి చేసేందుకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో 100 రోజుల ప్రణాళిక లక్ష్య సాధనపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వ్యవసాయం, అనుబంధ శాఖలు, పరిశ్రమలు, విద్యా, వైద్యం, రోడ్లు, భవనాలు, ఐసిడిఎస్, పౌర సరఫరాలు, తదితర శాఖల పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వారికి నిర్దేశించిన లక్ష్యాలలో 100 రోజులలో పూర్తిచేయవలసిన లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఆయా పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నూరు రోజుల ప్రణాళిక అమలులో ఏలూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుస్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలన్నారు. లక్ష్యాల సాధనపై ఆయా శాఖలు రూపొందించిన నివేదికలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలను కలెక్టర్ జారీ చేశారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, డీఆర్డీఏ పీడీ విజయరాజు, అటవీశాఖాధికారులు రవిశంకర్, హిమశైలజ,డ్వామా పీడీ పి . రాము, డిఎంహెచ్ఓ డా.శర్మిష్ఠ, డీఈఓ అబ్రహం, జిల్లా వ్యవసాయశాఖాధికారి హబీబ్ భాషా, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు, ఎంఐపి పీడీ రవికుమార్, ఉద్యానవనాలు శాఖాధికారి రామ్మోహన్, ఐసిడిఎస్ పద్మావతి, గృహనిర్మాణ శాఖాధికారి శ్రీనివాస్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, ప్రభృతులు పాల్గొన్నారు

## టీడీపీలో చేరిన వైసీపీ దిగ్గజాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లాకు చెందిన వైసీపీ దిగ్గజాలు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో షేక్ నూర్జహాన్, పెదబాబు, బొద్దాని శ్రీనివాస్, ఎం.మైబాబు, బొద్దాని అఖిలప్రియ తదితరులు టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు.

## బాల్యవివాహాలు నిరోధక చట్టంపై అవగాహన సదస్సు




పోడూరు, ఆగస్టు 27,ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ సి.హెచ్ ఇందిరా ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి, బాల్యవివాహాల నిరోధక చట్టంపై సీఎంపీవోలకు మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా బాల్యవివాహాల నిరోధానికి సంబంధిత శాఖలను సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. బాల్యవివాహాలు వాటి దుష్ప్రభావం పై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు, ఫోక్సొ చట్టాలు, వాటి వల్ల అమలు అయ్యే శిక్షల గురించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాలు ప్రోత్సహించిన, ఆ వివాహాల్లో ఎవరైనా పాల్గొన్న అమలయ్యే శిక్షల గురించి కూడా అవగాహన మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి. సుహాసిని, తహసీల్దార్ ఫాజిల్, అడ్వొకేట్ సి.హెచ్ విజయ,ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ కె. మోహన్ రాణి, జి. హేమతులసి, ఎమ్ ఎన్ పద్మావతి, కానిస్టేబుల్ సత్యనారాయణ, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి అధికారులే పట్టుకొమ్మలు

## కోమటి తిప్పలో ఎమ్మెల్యే నాయకర్



ప్రభాత వార్త నరసాపురం :నర్సాపురం నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే, ప్రభుత్వ అధికారులు సహకరించాలని, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం మొగల్తూరు మండలం, కోమటితిప్ప గ్రామంలో గల రక్షిత మంచినీటి విభాగం, స్టోరేజి ట్యాంక్, ఫిల్టర్ బెడ్, కుళాయి చెరువును ఎమ్మెల్యే నాయకర్ గ్రామస్తులు మరియు, అధికారులతో కలిసి సందర్శించిన అనంతరం, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు సహకరించాలని అన్నారు. ప్రజలకు గత ప్రభుత్వం కన్నా మెరుగైన సవలను అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో కోమటితిప్ప గ్రామంలో గల కుళాయి చెరువు పరిస్థితిపై ప్రజలను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐదు గ్రామాల ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో అక్రమ కుళాయి కనెక్షన్లు తొలగించాలని అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్ ద్వారా త్వరలో ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ సిస్టమ్ ను ఏర్పాటు చేసి, కుళాయి చెరువును ఆధునికరిస్తామని తెలిపారు. ప్రస్తుతం కుళాయి చెరువు నుండి ప్రతిరోజూ విడుదల అవుతున్న శుద్ధి జలాల వివరాల రికార్డు ను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రజలకు నాణ్యమైన శుద్ధి జలాలను అందించాలని అన్నారు.రాబోయే కాలంలో చెరువులో పేరుకుపోయిన సిల్టు తొలగించాలని, గత ప్రభుత్వ విధానాల నుండి అధికారులు బయటకు రావాలని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు



నూరు శాతం చేరేలా ప్రతి అధికారి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. డబ్ల్యూ.ఎస్. ఏ.ఇ. మోహనరావు, కొల్లాటి గోపీకృష్ణ, వలవల నాని, నిప్పులేటి తారకరామారావు పులపర్తి సూర్యనారాయణ, మేడిది బాబ్జి కొప్పాడ ఉమా మహేశ్వరరావు, మేడిది ప్రభాకర్, పడవల సత్యనారాయణ, సరిపల్లి ప్రసాదరాజు, కవురు ఆదినారాయణ, జోగి పండు, సత్తినేని మోహనరావు, మేకల లక్ష్మి నర్సింహం,వనమాలి శ్రీనివాస్, ఒడుగు ఏసుబాబు, బంధన మహాలక్ష్మి రావు, మరియు నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు విరమహిళలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శోభనాపురం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు

## - పాల్గొన్న మంత్రి పార్థసారధి..

ఆగిరిపల్లి/ ప్రభాతవార్త శ్రీ కృష్ణ భగవానుడు ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాలు ప్రసాదించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆకాంక్షించారు. మంగళవారం నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామంలో వెంచివున్న శ్రీ కృష్ణుని గుడి సన్నిధానంలో నిర్వహించిన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీ కృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వేదపండితులు అర్చకులు, మేళ తాళలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శాలువతో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధిని సత్కరించి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గ్రామాలలో పూర్వం అందరూ కలిసి మెలిసి కోలాటాలు, కర్రసాము వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అందరూ అన్నదమ్ములా ఉండేవారని తద్వారా ఆరోగ్యం, ఆనందంతో సంతోషంగా జీవించేవారని అన్నారు. ఈ ఆధునిక జీవనంలో ప్రతీ ఒక్కరూ బిజీ బిజీ జీవితం గడపడం ద్వారా ఇలాంటి సంస్కృత కార్యక్రమాలు లేక కొంత కుటుంబ నైతిక విలువలు కొరవడ్డాయని, ఇకనుండైన ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయాలు పాటించడం మంచిదని సూచించారు. తద్వారా కుటుంబ వ్యవస్థ మెరుగు పడి సహోదర ప్రేమ ఆప్యాయత అనురాగం కల్గి తద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. అలాగే గ్రామంలో



త్వరగా స్థల సేకరణ చేస్తే వెంటనే శ్రీకృష్ణుని గుడి కట్టించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ కృష్ణుని జన్మదిన వేడుకల్లో భక్తులకు అన్నప్రసాధాలు వడ్డించి భక్తులకు అభివాదం చేసిన మంత్రివర్యులు శ్రీ కృష్ణుని కరుణా కటాక్షంతో జిల్లా, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, రాష్ట్ర రైతాంగం అంతా పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. శ్రీ శ్రీ కృష్ణుని కరుణా కటాక్షంతో నూజివీడు నియోజకవర్గ ప్రజలు రైతులకు మేలు జరగాలని అదే విధంగా గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలువంటి పశు సంపద అంతా దిన దిన అభివృద్ధి చెంది తద్వారా ప్రజలంతా ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మెండుగా ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలని అన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బహుళ జాతి పరిశ్రమలు మన రాష్ట్రానికి తరలి వస్తున్నాయని త్వరలో వాటిని నెలకొల్పడం ద్వారా యువతీ యువతకు లక్షల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చి రాష్ట్రం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.



## జంగారెడ్డిగూడెంలో మిషన్ వాత్సల్య

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మిషన్ వాత్సల్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని నిరాదరణకు గురైన బాలబాలికలను గుర్తించి మండల కమిటీ ద్వారా గుర్తించిన 45మంది బల్ధిదారులకు రూ.24వేలు చొప్పున ఆరు నెలలకు గానుజమ చేస్తారన్నారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# గ్యాస్ ప్రమాద ముందస్తు

## చర్యలకు అవగాహన మీట్ డెమో నిర్వహించిన భారత్ గ్యాస్ సిబ్బంది




ప్రభాతవార్త నరసాపురం: స్థానిక టైలర్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రమాదవశాత్తు గ్యాస్ మంటలు ఎగసిపడితే తీసుకోవలసిన చర్యలపై ముందస్తు జాగ్రత్తలను వివరించారు. గ్యాస్ సిలిండర్ విషయంలోనూ స్టవ్ విషయంలోనూ తీసుకోవలసిన జాగ్రత్తలను చెబుతూ గ్యాస్ మంటలు ఎగసిపడితే ఏ విధంగా బయటపడాలి అనే అంశాలను చెప్పారు. రాత్రివేళ గ్యాస్ కట్టివేయాలని అదనపు సిలిండర్ఏ విధంగా భద్రపరుచుకోవాలి ఎలాంటి ట్యూబ్ను వినియోగించాలి తదితర అంశాలను మేనేజర్ ఎం శ్రీనివాస్ వివరించారు. భారత్ గ్యాస్ డీలర్ నెక్కంటి ప్రసాద్ తీసుకున్న చొరవతో ఈ క్యాంప్ నిర్వహించారు. కే శ్రీనివాస్ పి సురేష్ లతీఫ్ తదితరులు డెమో నిర్వహించారు.

# అన్న క్యాంటీన్ పై తప్పుడు ప్రచారాలు సహించం

## - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి

తణుకు రూరల్ (ప్రభాతవార్త) :పేద ప్రజలకు మూడు పూటలా ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ పై విష ప్రచారం మానుకోకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇటీవల తణుకు పట్టణం లోని ఉన్న అన్న క్యాంటీన్ శుభ్రత పై, ప్లేట్ లు ఎంగిలి నీటిలో కడుగుతున్నారు అంటూ సామజిక మధ్యమాలలో వచ్చిన ప్రచారాలు పూర్తిగా అవాస్తమని ఆయన మండిపడ్డారు. స్పష్టంగా "చేతులు కడుగు స్థలము" అని రాసి ఉన్నప్పటికి కొందరు కావాలని బురద చల్లటానికి, చేతులు కడిగే సింకులో, అన్నం తిన్న ప్లేట్లు పడేసి, అదే సమయంలో, చేతులు కడిగే సింకు బ్లాక్ అవ్వటంతో, సిబ్బంది వచ్చి ఆ ప్లేట్లు, చెత్త తీస్తున్న సమయంలో ఒక 40 సెకండ్ల వీడియో తీసి వైసీపీ నాయకులు సిగ్గు లేని తప్పుడు ప్రచారం చేపిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న అన్న క్యాంటీన్ వలన పేదల ఆకలి తీరడం వైసీపీ సైకోలకు మింగుడుపడటం లేదని దానితో ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఎంత విష ప్రచారం చేసినా, అన్న క్యాంటీన్లు ఆగవని జగన్ అండ్ కొ ఎన్ని ఫేక్ నాటకాలు ఆడినా, కుట్రలు చేసిన ప్రజలు నమ్మరని అన్నారు. ఈ సందర్భంగా తణుకు లో మాజీ మంత్రి మంత్రి గత వైసీపీ ప్రభుత్వం లో అన్న క్యాంటీన్ లను బలవంతంగా మూసి వేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే పేద వారి తరుపున పోరాటం చేయగా " రాజన్న క్యాంటీన్ " అని మొదలుపెట్టి పది రోజులు గడవకముందే మూసి వేసిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రారంభించిన పది రోజులలోనే మూసి వేసిన పరిస్థితి లో జనవరి 2020 లో మరోసారి పోరాటం చేస్తుండగా వంట మనిషి సెలవు పెట్టారని రేపటి నుండి మళ్ళీ ప్రారంభిస్తామని ప్రగల్బాలు పలికి మళ్ళీ పట్టుమని పది రోజుల కాకముందే మరోసారి మూసివేసి పేద వాడి కడుపు మీద కొట్టిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. జగన్ రెడ్డి ఆదేశాలలో స్థానిక వైసీపీ సైకో నాయకుడి ప్రమేయంతోనే నేడు అన్న క్యాంటీన్ లపై తప్పుడు ప్రచారాలకు పాల్పడి ప్రభుత్వం పై బురద జల్లాలని, అన్నం పెట్టి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లపై విషం చిమ్ముతున్నారని అన్నారు. రుచి, శుచి, శుభ్రతకు అన్న క్యాంటీన్లో అత్యంత ప్రాధాన్యమిస్తూ తణుకు లో అన్న క్యాంటీన్ లను నడుపుతున్నామని తెలిపారు

# నాటకం అద్వితీయం ... ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వెల్లడి.



ఉండి . ఆగస్టు 27. ప్రభాత వార్త : ప్రజలను చైతన్య పరచడవే కాకుండా నాటకం అద్వితీయమని పాత్ర పోషిస్తుందని ఉండి శాసనసభ్యులు కనుమూరు రఘురామకృష్ణం రాజు అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ గాదిరాజు రంగారాజును, రంగ సాయి ను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేసి సమాజ సేవ చేస్తూ స్వయంగా నటిస్తూ నాటకం మీద పరిశోధన చేయటం అభినందనీయం అన్నారు ప. గో జిల్లా నాటకం మీద చేసి డాక్టరేట్ పొండటం రాష్ట్రనికే గర్వకారణం అన్నారు. మైసూరు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన డాక్టర్ గాది రాజు రంగరాజు మాట్లాడుతూ మా ఉండి ఎమ్మెల్యే లాంటి ఎందరో మహానుభావులు ప్రోత్సాహవే ఈ పరిశోధన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన ఇన్ ఛార్జి అధ్యక్షులు జుత్తు క నాగరాజు, సింగ్ పూర్ అప్పలరాజు , కొత్తపల్లి నాగరాజు,రంగరాజును అభినందించారు.

# శ్రీహరి పేటలో ఉచిత వైద్య శిబిరం



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం పట్టణం 1వ వార్డు శ్రీహరిపేట లో నేషనల్ హెల్త్ మిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం సీజనల్ వ్యాదులు ప్రబలు తున్నాయని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకువాలని అన్నారు. ఇంటి ఆవరణలో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకువాలని, తద్వారా దోమలను అరికట్టవచ్చునని తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి అనారోగ్యం చేసినా వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన వైద్య సదుపాయం పొందాలని తెలిపారు. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహించవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ ప్రజలకు సూచించారు. పట్టణంలో ఏ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు తమ విధుల పట్ల అశ్రద్ధగా ఉండరాదనీ, ప్రతీ ఇంటికీ తిరిగి వార్డులో ఫివర్ సర్వే నిర్వహించి, జ్వర బాధితులను గుర్తించి, వారికి తగిన వైద్య సదుపాయం అందేలా కృషి చేయాలని అన్నారు. ఆరోగ్య శాఖ పట్టణంలో అవసరమైన మేరకు మెడికల్ క్యాంపులను ఎక్కువగా నిర్వహించి, ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని ఎమ్మెల్యే నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఉప అధికారి డా. ప్రసాద్, డా. మోహన, డా. సత్య భూషణ్ మరియు జనసేనపార్టీ నాయకులు బందెల రవీంద్ర, వలవల నాని, నిప్పులేటి తారక రామారావు, పోలిశెట్టి సాంబ, కెల్లా సత్తిబాబు దొండపాటి స్వాములు, పొన్నాల నాగబాబు,గుబ్బల మార్రాజు, పిల్లా శ్రీహరి , గన్నాబత్తుల ప్రసాద్, గ్రంధి నాని మరియు ఏ. ఎన్. ఎం, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ అధికారులు మరియు నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజుకి గ్రామాల్లో సేవా కార్యక్రమలు

నిడమర్రు ప్రభాతవార్త ఉంగుటూరు మండలం( నిడమర్రు ): జనసేన పార్టీ కార్యాలయంలో ఉంగుటూరు నియోజవర్గం ఎమ్మెల్యే పత్తిమట్ల ధర్మరాజు అధ్యక్షతన జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నాడు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఉంగుటూరు ఎంమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. మంగళవారం ఉ ంగుటూరు నియోజకవర్గం ఎం మ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వచ్చేనెల రెండవ తేదీన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆ రోజు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలు,ఎం మ్మెల్యే పాల్గొను కార్యక్రమాల వివరాల పై చర్చించటానికి నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఉంగుటూరు ఎంమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ మరొక వారం రోజుల్లో రానున్న జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, మన ప్రియతమా నాయకులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా అ రోజున అధినేత ఆకాంక్ష మేరకు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.అంతే కాకుండా ప్రతి కార్యకర్త పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుగుణంగా ప్రజా సేవకు అంకితం కావాలని అదే మనమంతా కలిసి పవన్ కళ్యాణ్ కి ఇచ్చే బహుమతి అని అన్నారు.అనంతరం మన రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర గా మార్చాలన్నదీ పవన్ కళ్యాణ్ సంకల్పం అని తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్క అభిమాని పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన ఎస్సై

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెద్ద నింద్రుకొలను ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించిన నిడమర్రు ఎస్ఐ వీర ప్రతాప్ పెద్ద నింద్రకొలను పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు విద్యార్థులు ఈ విషయంలో అత్యంత జగురు కథతో ఉండాలని విద్యార్థులు ఎటువంటి యాపకాలు పెట్టుకోకుండా చదువుపై దృష్టి సారించాలని పాఠశాలలో విద్యార్థుల ఒకరు పై ఒకరికి ప్రేమలతో కలిసి మెలిసి ఉ ండాలని చేసుకోవాలని అలాగే పరిచయం లేని వ్యక్తులు ఏమి ఇచ్చిన తీసుకోకూడదన్నారు విద్యార్థులు గ్రామానికి తల్లిదండ్రులకు చదువులో మంచి మార్కుల సంపాదించి పేరును తీసుకురావాలని అన్నారు ఎస్సై అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు పీవీ సత్యనారాయణ ఉపాధ్యాయులు సిహెచ్ జాకబ్ రాజ్ గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు



# డ్రైయినేజీ పూడిక తీత పనులు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : బుట్టాయగూడెం రోడ్డులో డ్రెయినేజీ పూడిక తీత పనులను మంగళవారం చేపట్టారు. ఇక్కడ డ్రెయినేజీ పూడుకుపోవడం వల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పూడిక తీతప నులను చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి పరిశీలించారు. ఆమె వెంట కౌన్సిలర్ దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ రమణ పాల్గొన్నారు.

# గురవాయిగూడెంలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు అత్యధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని దర్శించుకున్నారు. పలువురు భక్తులు 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. కాగా, దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రూ.1,12,655లు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయప ర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు పర్యవేక్షించారు.

# మహిళల రక్షణ పై అవగాహన.



అత్తిలి - ఆగష్టు 27 ( ప్రభాత వార్త ):ఆపదలలను ఎదుర్కొనే విధంగా మహిళలను చైతన్యం చేస్తున్నట్లు ఐసిడిఎస్ మంచిలి సెక్టార్ పర్యవేక్షకురాలు పి. మహాలక్ష్మి అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి లో మిషన్ శక్తి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. మహిళలకు ఆపదలో ఎదురైతే ఎవరిని సంప్రదించాలి ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయాలను మహాలక్ష్మి వివరించారు. వివాహానంతరం ఎదురయ్యే వరకట్న తదితర సమస్యలను ఎలా ఎదుర్కోవాలో , మహిళలకు గల రక్షణ చట్టాల పైన అవగాహనా కల్పించారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మహిళా సంరక్షణ అధికారి లక్ష్మీకుమారి , అంగన్వాడీ కార్యకర్తలు ఉండ్రాజవరపి రాణి , ఏ ఎన్. .ఎం. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మీ-కోసం దరఖాస్తు పై విచారణ



పోదూరు, ఆగష్టు 27,ప్రభాతవార్త: పోదూరు మండలం పండిత విల్లూరులో సబ్బిత శ్రీను తల్లి రేషన్ కార్డులో పేరు నమోదు కొరకు పెట్టిన మీ కోసం దరఖాస్తులు స్థానిక తహసిల్దార్ పాజీల్ విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల్లో ఆహార భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయన్నారు. తెల్ల రేషన్ కార్డు కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టరు కె. రాంబాబు, గ్రామ రెవిన్యూ అధికారి శ్రీనివాస్ రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబం కోసం గల్ఫ్ వెళ్లి విగతజీవి గా రాక .



అత్తిలి - ఆగష్టు 27 ( ప్రభాత వార్త ): కుటుంబాన్ని ఆర్థికం గా పైకి తీసుకు రావాలనే సంకల్పంతో అప్పు చేసి గల్ఫ్ వెళ్లిన ఒక మహిళ విగత జీవిగా తిరిగి వచ్చింది. వివరాలలోకి వెళ్ళితే అత్తిలి మండలం మంచిలి గ్రామానికి చెందిన బొంతా ప్రభాకర్ కూలి పనులు చేస్తుంటాడు. భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. జీవనోపాధి నిమిత్తం భార్య సత్య పద్మ ను విజయవాడ కు చెందిన మహిళా ఏజెంట్ కు 2 లక్షలు కట్టి మస్కట్ పంపింది. సత్య పద్మ కు హృదయ సంబంధ సమస్యలు ఉండటంతో ఆరోగ్యం క్షిణించటంతో తన ఊరు వెళ్లిపోతానని ఏజెంట్ కి చెప్పటం తో మరో 2 లక్షల 50 వేలు కట్టితే పంపుతానని చెప్పింది. దీనితో తన భర్త ద్వారా డబ్బు కట్టటం తో విమానం ఎక్కించారు. విమానం ఎక్కినా విషయాన్నీ ఏజెంట్ కుటుంబ సభ్యులకు తెలపక పోవటం తో అలాగే హైదరాబాద్ చేరుకుంది. అక్కడ పద్మకు తీవ్రమైన గుండె నొప్పి రావటం తో బస్సు లో విజయవాడ సమీపంలో మృతి చెందింది. పద్మ మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపించారు.

# ఏలూరు జిల్లాలో14,383 మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరా

ఏలూరు (ప్రభాతవార్త) : జిల్లాలో ఇంతవరకు మొత్తం 14,383 మెట్రిక్ టన్నుల ఇసుక వినియోగదారులకు సరఫరా చేయడమైనదని మైనింగ్ డిడి రవికుమార్ తెలిపారు. ఈనెల 27వ తేదీ మంగళవారం నాడు 3 బుకింగ్ సెంటర్ల ద్వారా 2,570 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా జరిగిందన్నారు. మూడు బుకింగ్ సెంటర్ల లో 141 ఆర్డర్లు నమోదు కాగా అన్ని%శీ%టికీ ఇసుక సరఫరా కాబడింది. 124 లారీలు,16 ట్రాక్టర్ల, ఒక 6 టైర్ల లారి ద్వారా ఇసుక సరఫరా చేయబడిందన్నారు. ఇబ్రహీంపేట స్టాక్ పాయింట్ వద్ద మెట్రిక్ టన్నుకు రూ.210,చేబ్రోలు స్టాక్ పాయింట్ వద్ద రూ.538, వింజరం స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు రూ.362 కు ఇసుకను విక్రయదారులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇక్కడ పెండింగ్ లేకుండా అందిన బుకింగ్ మేరకు ఇసుక వినియోగదారులకు సరఫరా చేయడమైనది. ఇసుక సరఫరాపై ర్యాండంగా 25 మంది వినియోగదారులకు ఫోన్ చేయగా నూరు శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

# తీజ్ ను బంజారాల జాతీయ పండుగగా గుర్తించాలి

## బంజారా బజరంగీ భేరి



టి.నర్సాపురం, ఆగస్టు-27, ప్రభాతవార్త: లంబాడీ తండాలు పాడి పంటలతో వెల్లివిరియాలని, గ్వార్ ప్రజలు సిరిసంపదలతో తులతూగాలని, కృష్ణాపురం గ్రామంలో తొమ్మిది రోజుల పాటు తీజ్ దీక్ష పూర్తి చేసుకున్న బంజారా ఆడబిడ్డలు సోమవారం తీజ్ ధర్మ దీక్షను విరమించారు. ఈ సందర్భంగా బంజారా బజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో తీజ్ బుట్టలను తీన్మార్ డప్పులతో, బంజారా నృత్యాలతో ఊరంతా ఊరేగింపు చేసి తీజ్ లను రాళ్ళ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా బంజారా బజరంగీ భేరి జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ బంజారా ప్రజలు తమ ఆడబిడ్డలను ఏడు భవానీల రూపంలో అపురూపంగా చూసుకుంటారని అన్నారు. చిన్నప్పటి నుండి ధైర్యసాహసాలు నూరి పోస్తారని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొనేలా సిద్ధం చేయడానికి తీజ్ పండుగను కన్యలైన ఆడపిల్లలతో చేయిస్తారని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి బి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలు తీజ్ పండుగను అంగరంగవైభవంగా చేసుకుంటారని, ఈ పండుగను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బంజారాల జాతీయ పండుగగా గుర్తించి, తీజ్ గుడులను నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. సంఘ కోశాధికారి ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచంలోనే భిన్నమైనవని ప్రకృతితో ముడిపడి, ప్రజల జీవన విధానాలను నడిపిస్తాయని, ఏ కాలానికి ఏ పంట అనుకులమో తెలుసుకుని ఆ పంటలను వేసే శాస్త్రీయమైన పండుగ తీజ్ అని అన్నారు.

# డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీచత్రపతి శత జయంతి డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత రచన, కథానిక రచనలోమెళకువలను, రచన విధానాలు గురించి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్ వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్బాబు మాట్లాడుతూ తెలుగు భాష ఎంత గొప్పదో వివరిస్తూ తెలుగు భాషలో సృజనాత్మకత పెంచుకోవాలన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ జి.వెంకట లాల్ను అభినందించారు. అనంతరం రమేష్ కార్తీక్ నాయక్ను సాహిత్య పారిజాతం అవార్డుతో సన్మానించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాలు జాతీయసమైఖ్యతకు, మానసిఖ, శారీరారోగ్యనికి దోహదపడతాయి : జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం ఆగస్టు 27 ప్రభతవార్త : క్రీడలు జాతీయ సమైక్యత, మానసిక శారీరక ఆరోగ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రముఖ హాకి క్రీడాకారులు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డి.ఎన్.ఆర్. కాలేజ్ %డ% ఎస్.సి.హెచ్.బి.ఆర్.ఎం. హైస్కూల్ నందు మూడు రోజులపాటు నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ జ్యోతి, క్రీడా ప్రతిజ్ఞ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైక్యత భావాలను పెంపొందిస్తాయని, అలాగే మానసిక, శారీరక ఆరోగ్య ఆరోగ్యం అందించేందుకు దోహదపడతాయని అన్నారు. నేడు ఒలింపిక్స్ క్రీడలలో కూడా మన భారతీయ క్రీడాకారులు ఎన్నో విజయాలు సాధించడం గొప్ప విశేషమన్నారు. బాల్యం నుంచి క్రీడల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయని, విద్యార్థులు క్రీడలలో బాగా రాణించాలని కోరారు. తొలుత క్రీడా ర్యాలీ డిఎన్నార్ కళాశాల క్రీడా మైదానం నుంచి సరోవర్ రోడ్డు మీదుగా అభిరుచి కెనాల్ వరకు ర్యాలీ సాగింది.

జిల్లా క్రీడాభివృద్ధి శాఖాధికారి ఏం.రాజేష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు వివిధ పోటీలను నిర్వహిస్తున్నామని, పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆగస్టు,29న ప్రశంసా పత్రలను అందిస్తామని అన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి శాఖాధికారి ఏం.రాజేష్, ఎస్.ఎస్.ఏ పి.ఓ శ్యాంసుందర్, తహాశీల్దార్ రవి రాంబాబు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, సిఐ కాళి చరణ్, డిఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు, జాయింట్ సెక్రటరీ కూనపరాజు రామకృష్ణంరాజు, ప్రిన్సిపాల్ జి.మోజేష్, పిడి బీవీ నరసింహరాజు, పీఈటిలు జిపిసి శేఖర్ రాజు, పీ రామబద్రిరాజు, పీవీ నరసింహారాజు, డా.గాదిరాజు రంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కలిదిండిలో జోరుగా అక్రమ కట్టడాలు

## పట్టించుకోని పంచాయతీ అధికారులు

కైకలూరు ఆగస్టు 27 (ప్రభాతవార్త) మండల కేంద్రమైన కలిదిండి గ్రామంలో అక్రమ కట్టడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేవారే లేకుండా పోయారు. ఏ వీధిలో చూసినా రోడ్లను కబ్జా చేస్తూ.. పార్కింగ్కు సెల్లార్లను వదిలేయకుండా.. బాల్కానీలను పెంచి బహుళ అంతస్థులు నిర్మిస్తున్నారు. అనుమతులు ఒకదానికి తీసుకుంటూ.. నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. ప్రధానంగా కలిదిండి గ్రామపంచాయతీ కార్యాలయంకు అతి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ రోడ్డు శివారు రామాలయం ఎదురుగా కడుతున్న భవనమే నిదర్శనం. పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ పరం ను కూడా ఆక్రమించి భవనం నిర్మించారు. ఇంతజరుగుతున్నా పంచాయితీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో అక్రమ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. పంచాయితీ పరిధిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం జి ప్లస్ టూకే అనుమతి అని ప్రకటించినా అక్రమార్కులు 5 అంతస్థులు భవన నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు జీప్లసటూకు అనుమతి తీసుకొని ఐదు అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారు. ఈ విధంగా తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిద్ర మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కొందరు పార్కింగ్కు సెల్లార్స్ వదిలేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టి యథేచ్ఛగా అద్దెకు ఇచ్చుకుంటున్నారు. దీనిపై కలిదిండి పంచాయతీ ఈవోను వివరణ కోరగా అనుమతులు లేవని చెప్పారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు. ఏదిఏమైనా అక్రమ కట్టడాల నిర్మాణాలకు కలిదిండి పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటారో ? చేతులు దులుపుకుంటారో వేచి చూడాలి.

# అంకితభావంతో పనిచేసి బిజెపి సభ్యత్వాలు పెంచాలి

## - కైకలూరు అసెంబ్లీ కన్వీనర్ వేంపాటి విష్ణు

కైకలూరు ఆగస్టు 27 (ప్రభాతవార్త) :విలువలతో కూడిన రాజకీయాలకు చిరునామాగా నిలిచిన భారతీయ జనతాపార్టీ సభ్యత్వం అత్యధిక సంఖ్యలో స్వీకరించేలా చూడాలని కోరుతూ ఏ పార్టీ కైనా కీలక ఘట్టమైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి కైకలూరు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కైకలూరు నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వేంపాటి విష్ణు రావ్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు మండల అధ్యక్షులు కట్టా వీర రాఘవులు అధ్యక్షతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం పై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ వేంపాటి విష్ణు రావు పాల్గొని సభ్యత్వాల నమోదుపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 1 వ తేదీ జాతీయ స్థాయిలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఇతర జాతీయ నాయకులు సభ్యత్వ నమోదు తో ప్రారంభం కానుందన్నారు. 18 కోట్ల సభ్యులతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా భారతీయ జనతాపార్టీ ఉందన్నారు. గతంలో జరిగిన సభ్యత్వ నమోదు లో కైకలూరు నియోజకవర్గం లో 77వేలకు పైగా సభ్యులను నమోదు చేసి రాష్ట్రంలోని రూరల్ నియోజకవర్గాలలో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమం లో శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ నేతృత్వంలో అత్యధిక సంఖ్యలో పార్టీ సభ్యులుగా నమోదు చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని కోరారు. సభ్యత్వ నమోదు 8800002024 నెంబర్ ద్వారా మిస్డ్ కాల్ పద్ధతి,క్యూఆర్ కోడ్ విధానం మరియు నమో యాప్ ద్వారా, ఫామ్ ద్వారా కూడ చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ ప్రముఖ్ వేంపాటి గోవింద చంద్రశేఖర్,సహ ప్రముఖ్ బోయిన బాలాజీ,పామర్తి రాంబాబు,పోలగాని మహాలక్ష్మడు. బోడవుల రాజేష్ ,యేసు పాదం ,కాల్దరి సూర్యనారాయణ ఖండుబోతు నాగరాజు , అడవి మాధవరావు, బాష్యబోయిన శ్రీనివాస్,సమయం శ్రీను తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# 'సరిపోదా శనివారం' ఎంజాయ్ చేస్తారు: నాని

నేచురల్ స్టార్ నాని క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటిసునతనన ఈ మూవీలో ఎస్‌జె సూర్య పవర్‌ఫుల్ రోల్ ప్లే చేసునతనానననరు. ఈ చినరతాన్ని డివివి ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఇపనపటికే ప్రతి ప్రమోషన్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథనయంలో నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో 'సరిపోదా శనివారం' విశేషాలని పంచుకున్నారు.

**'సరిపోదా శనివారం'లో మీకు ఎక్సయిట్ చేసిన పాయింట్?**

ట్రైలర్‌లో ఏదైతే చూపించామో అది నాకు బాగా ఎక్సయిట్ చేసింది. దాని నెరేటివ్ ఎలా ఉంటుందనే మీరు సినిమాలో చూడాలి. ఐడియాని ట్రైలర్‌లో చెప్పాం. ఆ ఐడియాని ఎలా ఎగ్జిక్యూటివ్ చేసామనేది తెలియాలంటే సినిమా చూడాలి.

**సరిపోదా శనివారం'లో మీకు ఛాలెంజింగ్‌గా అనిపించిన పార్ట్ ఏమిటి?**

ఛాలెంజింగ్ అంటూ ఏమీ లేదు. చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. జనరల్‌గా నా సినిమాలన్నిటిలో తెలియని ఒక బరువును



మోస్తుంటాను. అది ఈసారి ఎస్జే సూర్యమీద, వివేక్‌మీద వుంది. నేను కొంచెం బ్యాక్‌సీట్ తీసుకున్నాను.

**జేక్స్ బిజోయ్ మ్యూజిక్ గురించి?**

'సరిపోదా శనివారం' చాలా రేసీ ఫిలిం. నెగేటివ్ కూడా రేసీగా వుంటుంది. సినిమా పరిగెడుతుంటుంది. ఇలాంటి పరిగెడుతున్న సినిమాకి ఏం స్కోర్ చేస్తాడనే ఒక క్యురియాసిటీని వుండేది. నిన్న వెళ్లి ఆర్ఆర్ చూశా. బేసిగ్గా సినిమాల్లో హీరోకి ఇంట్రోసాంగ్ వుంటుంది. తర్వాత మేలోడీలు, ఎమోషనల్ సాంగ్స్ వస్తాయి.

**సినిమాకి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నారని నిర్మాత దానయ్య చెప్పారు?**

నా ప్రతి సినిమాకి ఇలానే చేస్తానండి. నా డైరెక్టర్‌కి ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌లా పనిచేసానతను. నా నిర్మాతలందరూ హ్యాపీగా వుండాలని కోరుకుంటాను. సినిమా రిలీజైన తర్వాత అందరూ హ్యాపీగా వున్నారని తెలిస్తేనే సక్సెస్ అని ఫీలౌతాను.

**ఇందులో యాక్షన్ పార్ట్ ఛాలెజింగ్‌గా అనిపించిందా?**

ఇందులో 20 పర్సెంట్ యాక్షన్, 80 పెర్సెంట్ యాక్షన్ మూడ్ వుంటుంది. ఇందులో యాక్షన్‌మూడ్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**దసరా తర్వాత ఇతర రాష్ట్రాల్లో కూడా రిలీజ్ చేస్తున్నారు కదా..అపనపటికి ఇప్పటికి రెస్పాన్స్ ఎలా వుంది?**

నిజంగా అంత ప్రేమని నేను ఊహించలేదు. వేరే రాష్ట్రాలలో ఈవెంట్‌కి వస్తున్న జనాలని చూస్తుంటే ఇలా ఎలా వస్తున్నారని సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తుంది. సినిమా సినిమాకి చాలా ఆదరణ పెరుగుతోంది. ఇది బాధ్యతని మరింత పెంచుతోంది.

**మీ జర్నీలో మోస్ మెమరబుల్ మూమెంట్?**

పర్సనల్ లైఫ్‌లో అయితే జున్ను బర్త్‌డే. సినిమాల విషయానికి వస్తే మారుతూ వుంటుంది. దసరా సినిమాని సుదర్శన్‌లో చూసినప్పుడు చాలా మెబరబుల్‌గా అనిపించింది. ఈ సినిమాతో మరో ఫ్రెష్ మెమరీ రాబోతుంది.

# 'కన్నప్ప' ఫస్ట్‌లుక్ విడుదల

కృష్ణాష్టమి సందర్భంగా 'కన్నప్ప' నుంచి అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మోహన్‌బాబు విష్ణుమంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోంది. ఇప్పటికే కన్నప్ప మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెరిగింది. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారంనాడు స్పెషల్ క్యారెక్టర్‌ను పోషించిన మంచువారి మూడో తరం నుంచి అవ్రామ్ భక్త మంచు లుక్‌ను రిలీజ్ చేశారు. విష్ణు మంచు తనయుడు అవ్రామ్ భక్త మంచు కన్నప్ప సినిమాతో తెరపైకి ఎంట్రీ ఇస్తున్నారు. కన్నప్పలో అవ్రామ్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను డా॥ మంచు మోహనబాబు రిలీజ్ చేశారు.

ఇక ఈ పోస్టర్‌లో అవ్రామ్ ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. పోస్టర్ బ్యాక్ గ్రౌండ్‌లో కాళీమాత విగ్రహం డిజైన్ కూడా అదిరిపోయింది. తిన్నడు బాల్యానికి సంబంధించిన లుక్‌లో అవ్రామ్ కనిపించబోతున్నాడు. విష్ణుమంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా రాబోతోంది. అవా ఎంటర్టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్



సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబరులో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.

# మెగాస్టార్ అభిమానికి సత్కారం



అభిమాని ఈశ్వరయ్య కుటుంబాన్ని సత్కరించిన మెగాస్టార్ చిరంజీవి ఆగస్ట్ 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే అభిమాని తిరుపతి నుండి తిరుమల కొండ వరకు పొర్లు దండాలు చేస్తూ వెళ్లి తన అభిమానాన్ని చాటుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, ఈశ్వరయ్యను, ఆయన కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని తన ఇంటికి ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. వారి కుటుంబానికి పట్టుబట్టలు పెట్టి సత్కరించటం విశేషం. ఈసందర్భంగా ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటానని మెగాస్టార్ హామీనిచ్చారు. సోమవారం మెగాస్టార్ చిరంజీవి అయ్యప్ప మాలను ధరించారు. ప్రతీ ఏటా అయ్యప్ప మాలను ధరించే ఆయన ఈ ఏడాది కూడా మాలను ధరించారు. మాలధారణలోనూ ఈశ్వరయ్య కుటుంబంతో చిరంజీవి కలిసి మాట్లాడారు. సాధారణంగా చిరంజీవి తన హార్డ్ కోర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. చాలాసందర్భాల్లో ఇది నిరూపణ అయ్యింది. ఇప్పుడు ఈశ్వరయ్య గురించి తెలియగానే మరోసారి మెగాస్టార్ చిరంజీవి ఆయన్ని, ఆయన కుటుంబాన్ని ప్రత్యేకంగా కలుసుకున్నారు. గతంలో ఈశ్వరయ్య తిరుపతి నుంచి మెగాస్టార్ ఇంటివరకు సైకిల్ యాత్రను నిర్వహించారు. అదేవిధంగా తమ్ముడి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజుకు, జనసేన గెలుపుకు పొర్లుదండాలు చేయటం విశేషం.




# తల్లిమనసుకు అద్దంపట్టే చిత్రం



'ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీ రంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం 'తల్లిమనసు'. రుచిత మహ లక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్, బిహెచ్ఈఎల్‌లో హీరోయిన్ ఇంటికి సంబంధించిన సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఇందులో భాగంగా రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాత్విక్, సాహిత్య, దేవీప్రసాద్, శుభలేఖ సుధాకర్‌లపై చాలా కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ "30 శాతం షూటింగ్ పూర్తయిందని, సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తి చేస్తామని" చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ "వాస్తవిక కుటుంబ అంశాలకు దగ్గరగా తల్లిమనసుకు అద్దం పట్టే చిత్రమిదని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్(సిప్పీ) మాట్లాడుతూ "ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం" అని చెప్పారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవీప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంతకుమార్, గౌతంరాజు, దేవిశ్రీ, జబర్దస్త్ ఫణి తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మూల కథ, శరవణన్, కథా విస్తరణ, ముత్యాల సుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్, పాటలు: భువనచంద్ర; సంగీతం: కోటి, డి.ఓ.పి: ఎన్.సుధాకర్ రెడ్డి, ఎడిటింగ్, నాగిరెడ్డి, ఆర్ట్: వెంకటేశ్వరరావు; సమర్పణ: ముత్యాల సుబ్బయ్య: నిర్మాత: ముత్యాల అనంత కిషోర్; స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వి.శ్రీనివాస్(సిప్పీ).

# శివకార్తికేయన్ ద్విభాషా యాక్షన్ చిత్రం

ప్రిన్స్ శివకార్తికేయన్ ద్విభాషా యాక్షన్ చిత్రం అమరన్. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి రచన, దర్శకత్వం వహించారు. ఉలగనాయగన్ కమన్‌హాసన్, ఆర్.మహేంద్రన్, సోనిపిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ దీపావళి అక్టోబర్ 31న చిత్రం థియేటర్‌లలో విడుదలకు సిద్ధంగా ఉంది. కాగా, హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అతని సోదరి నిఖితారెడ్డి ఈ సినిమా ఏపీ, టీఎస్‌ల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సెన్సేషనల్ హిట్ విక్రమ్ తర్వాత కమల్ హాసన్ ప్రొడక్షన్ హౌస్‌తో శ్రేష్ట్ మూవీస్‌కి ఇది రెండవ చిత్రం కావడం విశేషం. విక్రమ్ చిత్రం సమయంలో చేసిన ప్రమోషన్లు, భారీ విడుదల కోసం సుధాకర్ రెడ్డి చేసిన ప్రయత్నానికి కమల్ హాసన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రేష్ట్ మూవీస్ ఇక్కడ విడుదల చేయడంతో తన చిత్రం అమరన్ మరింతగా విజయపథంలోకి వెళ్లనున్నదనే నమ్మకాన్ని కమల్ హాసన్ వ్యక్తం చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న అమరన్‌లో శివకార్తికేయన్ మునుపు ఎన్నడూ చూడని సరి కొత్త గెటప్‌లో కనిపించనున్నారు. ఆయన సరసన సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. అగ్రశ్రేణి సాంకేతిక బృందంలో సంగీత దర్శకుడు జి.వి.ప్రకాష్, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, సినిమాగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్.కలైవాసన్ మరియు యాక్షన్ డైరెక్టర్లు అన్బరివ్ మాస్టర్స్‌తో పాటు స్టీఫన్ రిక్టర్ ఉన్నారు. ఈ చిత్రం "ఇండియాస్ మోస్ట్" అనే పుస్తకంలోని "మేజర్ వరదరాజన్" కథ ఆధారంగా రూపొందించబడింది.




# బాక్సాఫీస్ చేరువలో 'తంగలాన్'

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'తంగలాన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయం సాధించింది. చియాన్ విక్రమ్ కెరీర్‌లో 26 కోట్ల రూపాయల బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంది. కొత్త మూవీస్ రిలీజ్ అవుతున్నా 'తంగలాన్' సినిమా సెకండ్ వీక్‌లో తమిళనాడు, ఏపీ, తెలంగాణ అంతటా స్ట్రాంగ్ హోల్డ్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సినిమా తాజాగా 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్కుకు రీచ్ కానుంది. ఈ నెల 30న నార్త్‌లో 'తంగలాన్' రిలీజ్‌కు సిద్ధమవుతోంది. రెండో వారంలో తంగలాన్ సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. తంగలాన్ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా, నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై మొదలైనవారు నటిస్తున్నారీ సినిమాలో.



# 'క్ర్యాజీ' కొటేషన్ గ్యాంగ్ మూవీ గ్రాండ్ లాంచ్

జాకీష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ 'క్ర్యాజీ గ్యాంగ్ వార్'. ఎన్టీఆర్ శ్రీను సమర్పణలో వస్తున్న ఈ మూవీకి సంబంధించి తెలుగు వరల్డ్ వైడ్ రిలీజ్ హక్కులను రుషికేశ్వర్ ఫిల్మ్స్ బ్యానర్ కింద నిర్మాత వేణుగోపాల్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో ముఖ్య అతిథులుగా టి.ప్రసన్నకుమార్, దామోదర్, శ్రీను, శివనాగు, నిర్మాత వేణుగోపాల్, ఎన్టీఆర్ శ్రీను మొదలైనవారు పాల్గొన్నారు. ఈ నెల 30న ఈ సినిమాని ఐదు భాషల్లో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత వేణుగోపాల్ "అడగగానే ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేశారు. ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్‌గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు" అన్నారు. ఎన్టీఆర్ ప్రెజెంట్స్ ఎన్టీఆర్ శ్రీను మాట్లాడుతూ "నాకు గురువు, దైవం లాంటి వ్యక్తి ప్రసన్న కుమార్. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వివేక్ కుమార్, కన్నన్ బాలా గార్ల దగ్గ 15 సంవత్సరాలు దర్శకత్వం శాఖలో పని చేశాను. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు. టి.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ "జాకీష్రాఫ్, సన్నీలియోన్, ప్రియమణి లాంటి పెద్ద స్టార్స్‌ని పెట్టుకుని ఇప్పుడు కమర్షియల్ సినిమాకి ఏం కావాలో అలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని నిర్మించారు. శివపుత్రుడు లాంటి సినిమాకు దర్శకత్వం వహించిన బాలా దగనగర అసిస్టెంట్‌గా చేసిన వివేక్ కుమార్ కన్నన్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ "క్ర్యాజి ట్రైలర్ పెద్ద షాక్ ఇచ్చింది. ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించి, బాగా డబ్బులు తెచ్చిపెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఈ చిత్రంలో



జాకీష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా అర్జున్ తదితరులు నటిస్తున్నారు.

# హార్మోన్లు సుమతులంగా ఉండాలంటే.. !

హార్మోన్ల అసమతౌల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. అతిగా బరువు పెరగడం, నిద్ర పట్టకపోవడం, బద్ధకంగా అనిపించడం, రుతు సంబంధిత సమస్యలు.. మొదలైనవన్నీ హార్మోన్ల అసమతౌల్యతకు కారణాలు కావచ్చు. అయితే శరీరంలో వివిధ రకాల హార్మోన్లన్నీ సవ్యంగా విడుదలైనప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం. మరి ఇందుకోసం నిపుణులు సూచించే



కొన్ని సలహాలేంటో తెలుసుకుందాం..

**ఏడెనిమిది గంటల నిద్ర..** నిద్రలేమితో కూడా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. కాబట్టి రోజుకి కనీసం 7-8 గంటలు నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే హార్మోన్లు సమతుల్యంగా ఉంటే శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. అంతేకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలూ దరిచేరవు.

**వ్యాయామం చేయాలి..** హార్మోన్ల అసమతుల్యత ఏర్పడినప్పుడు వాకింగ్, స్విమ్మింగ్.. లాంటి వ్యాయామాలు చేయాలి. ఇలా చేయడం వల్ల కొద్ది కాలంలోనే ఈ సమస్యను దూరం చేయవచ్చు ఎలాంటి వ్యాయామాలు చేయాలన్న విషయంలో నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి.

**ఆహారంలో విషయంలో..** హార్మోన్లను సమతుల్యంగా ఉంచుకోవడానికి.. మన తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు తగినంత మేర ఉండేలా చూసుకోవాలి. రోజు రెండుమూడు రకాల కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు.. ఎందుకంటే వీటిలో ఫైబర్ ఎక్కువగా



ఉంటుంది. ఇది రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని సమన్వయ పరుస్తుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి యాపిల్, జామ పండ్లను ఎక్కువగా తినాలి.

**కొబ్బరినూనెతో..** హార్మోన్లపై కొబ్బరి నూనె ప్రభావం చాలానే ఉంటుంది. శరీరంలో వివిధ హార్మోన్లు ఉత్పత్తి కావడానికి కొబ్బరి నూనె కూడా ఉపయోగపడుతుంది. అంతేకాదు.. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

**వెజిటబుల్ ఆయిల్స్..** మన శరీరంలో కొవ్వుల పాత్ర చాలానే ఉంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, వివిధ కనాలు తిరిగి నిర్మితమవడానికి కొవ్వులు ఎంతో ఉపయోడపతాయి. ఈ క్రమంలో వెజిటబుల్ ఆయిల్స్‌లో పాలీశ్చాచురేటెడ్ కొవ్వులు అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి వంటకాల్లో ఈ



నూనెల్ని వాడటం మంచిది.

**కాఫీ..** అలవాటైందనో లే ఇష్టమనో కొందరు పదే పదే కాఫీ తాగుతుంటారు. కానీ కాఫీ ఎక్కువగా తాగకూడదు. ప్రత్యేకించి గర్భవతిగా ఉన్నప్పుడుకాఫీ తాగితే కొన్ని సందర్భాల్లో అది ఆరోగ్యం పైన దుష్ప్రభావం చూపించే ప్రమాదమూ లేకపోలేదు.

**టాక్సిన్స్‌కి దూరంగా..** ఇంట్లో వివిధ వస్తువులను శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలు, క్రిమి సంహారక మందులు, ప్లాస్టిక్ మొదలైన వాటిలో విష పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు ఇలాంటి వాటిని ఉపయోగించకపోవడమే ఉత్తమం. □

# సవాళ్ల కేసుల దర్యాప్తులో కీలకపాత్ర ..



సంపత్‌మీనా,



సీమా పహుజా..

ప్రాణాలు రక్షించాల్సిన వైద్యురాలు.. అత్యంత పాశవికంగా బలైంది. నలుగురినీ కాపాడే వారికే రక్షణ లేదని తోటివైద్యుల ఆగ్రహం ఓవైపు. అత్యంత కిరాతకంగా చంపేస్తే.. ఆత్మహత్యగా చిత్రీకరించాలను కోవడం చూసి సామాన్య జనాలు చూపుతున్న కోపం మరోవైపు. ఎక్కడ నిందితులను కాపాడతారోనన్న భయంతో న్యాయం చేయాలంటూ నిరసనలు కొనసాగిస్తున్నారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం దీన్ని సుమోటోగా తీసుకుని కేసును సిబిఐకి అప్పగించింది. అలా దర్యాప్తు బాధ్యతలిప్పుడు ఇద్దరు మహిళల చేతుల్లోకి వెళ్లాయి. వాళ్లే **సంపత్‌మీనా, సీమా పహుజా..** ఇంతకీ వీళ్ల ప్రత్యేకతేంటి?

2017,, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 17 ఏళ్ల బాలిక కిడ్నాప్‌కి గురైంది. బాధితురాలిపై స్థానిక ఎమ్మెల్యే సహా మరికొందరు అత్యాచారం చేశారు. అదేమన్న ఆమె తండ్రిపై తప్పుడు కేసులు మోపి ఆయన మరణానికి కారణమయ్యారు. వారి కుటుంబాన్నీ ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. అయినా బాధితురాలు న్యాయపోరాటం చేసింది. ఈ కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్లాక ప్రధానే నిందితుడికి యావజీవశిక్ష పడింది. ఇంకొకటి హాథ్రాస్ ఘటన. 19 ఏళ్ల దళిత అమ్మాయిని ఉన్నత వరానగనికి చెంఇన నలుగురు సామూహిక అత్యాచారం చేశారు. త్రీవ గాయాలపాలైన ఆ అమ్మాయి రెండు వారాల తరవాత చనిపోయింది. కనీసం అయినవాళ్లని ఆఖరి చూపు కూడా చూసుకోనియకుండా ఆ అమ్మాయిని దహనం చేశారు. ఇదీ అప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇలాంటి ఎన్నో కేసుల్లో నిందితులను జైలుకు పంపడంలో కీలక పాత్ర పోషించారు సిబిఐ ఆఫీసర్లు సంపత్ మీనా, సీమా పహుజా!

**మానవ అక్రమ రవాణాను అడ్డుకుని...** సంపత్ మీనా.. సిబిఐ అడిషనల్ డైరెక్టర్, ఝార్ఖండ్ కేడర్‌కి చెందిన 1994 బ్యాచ్ ఐసిఎస్ ఆఫీసర్. మహిళల ఇబ్బందులు, మానవ హక్కులపై కృషి చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. తండ్రి, భరనత ఇద్దరూ ఐపిఎస్ ఆఫీసర్లే. డిప్యూటేషన్ మీద 2017లో సిబిఐలోని వచ్చిన మీనా.. గత ఏడాది ఆగస్టులో సిబిఐ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఢిల్లీలో 'ద బ్యూరో ఆఫ్ పోలీస్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్'లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు పిల్లల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. తప్పిపోయిన పిల్లలను కనిపెట్టి, వారికి పునరావాసం కలినపంచే ఆపరేషన్ ముస్కాన్'ను ముందుకు తీసుకెళ్లడమే కాదు. ఝార్ఖండ్‌లో 700 మంది పిల్లలు తిరిగి తల్లిదండ్రులను చేరుకేనేలా చూశారు. రాంచీలో ఎస్ఎస్‌పిగా చేసిన తొలి మహిళా ఐపిఎస్, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆమె చూపిన





ధైర్యసాహసాలకు పురస్కారాలూ దక్కాయి. ఉన్నావ్ కేసులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర పతి పురస్కారాన్నీ అందుకున్నారు.

**సాంకేతికతతో చెక్ చెప్పేస్తూ...** 2017 హిమాచాల్‌ప్రదేశ్ 'గుడియా' కేసు గురించి విన్నవారెవరికైనా 'సీమా పహుజా' గుర్తొస్తారు. పదోతరగతి అమ్మాయి స్కూలుకి వెళ్లే దారిలో కనిపించకుండా పోయి, రెండ్రోజుల తరవాత శవమై దొరికింది. ఏమాత్రం ఆధారాల్లేని ఈ కేసుని విజయ వంతంగా ఛేధించారు సీమ. దీనికోసం అడ్వాన్స్‌డ్ డిఎన్ఎ టెక్నాలజీని వాడారు. హాథ్రాస్ హత్యాచార కేసులోనూ సైంటిఫిక్ టెక్నాలజీతోనే విజయం సాధించారీమె. జీనియస్ ఆఫీసర్‌గా సీమకి పేరు. సిబిఐలో ఎస్‌పిగా ఉన్న ఈమె 1993లో ఢిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా చేరి ప్రమోషన్లు అందు కున్నారు. డిఎస్‌పి అయ్యాక మాన అక్రమ రవాణా, హత్యలు, మైనర్ బాలికలపై జరిగే నేరాలను అడ్డు కున్నారు. నిజానికి కుటుంబ బాధనయతల రీత్యా సీమ పదవీ వివరణ చేయానుకున్నారు. అప్పటి సిబిఐ డైరెక్టర్ నచ్చజెప్పడంతో ఆగిపోయారు. ఎన్నో కేసుల దర్యాప్తులో కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ బోలెడు. పనిలో కచ్చితత్వం, ఎలాంటి ఒత్తిళ్లకూ తల్గొగకపోవడం వీరితత్వం. అందుకే అత్యుత్తమ అధికారిణులుగా పేరొందిన వీళ్లిద్దరినీ రంగంలోకి దింపారు. 25 మంది ఉన్న బృందాన్ని నడిపిస్తూ మీనా పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటే.. క్షేత్రస్థాయిలో దర్యాప్తును సీమ పూర్తి చేయనున్నారు. □

# ఫేషియల్ కిప్పింగ్‌తో నవ యవ్వనంగా !

వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడు తుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేషియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. బాడీ కప్పింగ్‌ను పోలి ఉన్నా. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు.





మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్? సౌందర్య పోషణలో దీని పాత్రేంటి? తెలుసుకుందాం..

**బాడీ కప్పింగ్..** చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలామంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్' కూడా ఇలాంటిదే! కానీ దీని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. చర్మానికి రక్తప్రసరణను పెంచి పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. బాడీ కాప్పింగ్‌లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్నప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ. ఫేషియల్ కప్పింగ్‌లో ఈ సమస్య ఉండకపోవచ్చంటున్నారు.

✦ కప్పింగ్‌లో మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్‌లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్‌తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్తమృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.

✦ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి.

✦ ఇప్పుడుచేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. కొన్ని ఫేస్ ఆయిల్/ సీరమ్‌ని కూడా వాడచ్చు. దీనివల్ల కప్



మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు.

✦. గడ్డం వల్ల నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్న కప్‌ని అమర్చుకోవాలి. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడా కప్‌ని కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారీగా కప్‌ను అమర్చుకొని తొలగించుకోవాలి.

✦. బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్‌ని కూడా ఉపయోగించచ్చు. ఇలా అవసరమైన ముఖ భాగాల్లో కప్పింగ్ చేసుకోవాలి.

✦. ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్లు కప్పింగ్ పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడి పొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/సీరమ్ రాసుకోని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీని వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసిస్తాయి. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది. ✦. ఆపై మీ బ్యూటీ రొటీన్‌ని యథావిధిగా కొనసాగించచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాల్ని చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్‌ని ఇంట్లోనే స్వయంగా చేసుకోవచ్చు. లేదంటే నిపుణులు ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడు సత్ఫలితాలు పొందవచ్చుంటున్నారు. □

# ఇలా చేస్తే బూజు పట్టవు !

**వర్షాకాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింటో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్.. వంటివి బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి.**



◆. బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలవరకు ప్యాకెట్లలో పిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక.. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ జూజు పడతాయి కదా! కాబట్టి సాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది.



◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నిత్యావసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్‌ని రెండు ఒకచోట నిల్వ చేయకుండా విడివిడిగా భద్రపరచడం వల్ల రుచి కోల్పోకుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.

✦. తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

✦. గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి. కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచి.. అందులో కొన్ని బిర్యాని అకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి. □

# చికెన్ డోనట్స్

సాయం త్రం వేళ చికెన్ డోనట్స్ తింటే బాగుంటుంది కదూ! ఇవి పార్టీ స్టార్టర్స్ కూడా. ఈ డోనట్స్‌ను సులభంగా తయారు చేసే విధానం..



**కావలసినవి :** చికెన్ కీమా-పావుకిలో, వెల్లుల్లి తరుగు-చెంచా, బంగాళదుంప-ఒకటి ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, చొప్పన, క్యారెట్లు-2, చిల్లీ ఫ్లేక్స్, జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్ పౌడర్-పావు చెంచా చొప్పున, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, మైదా పిండి, బ్రెడ్ పౌడర్-2 టేబుల్ స్పూన్లు చొప్పున, గుడ్డు-ఒకటి, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ముందుగా బంగాళదుపంలు ఉడికించాలి. కారెట్లను తురమాలి. చికెన్, వెల్లుల్లి, బ్రెడ్ పొడి, ఉల్లిపాయ ముక్కలు, క్యారెట్ తురుము,కారం, చిల్లీ ఫ్లేక్స్, ఉప్పు జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్‌పొడి, కొత్తిమీరలను బ్లెండర్ జార్‌లోకి తీసుకుని మెత్తని పేస్టుగా చేసుకోండి. ఒక ప్లేట్‌లో నూనె రాసి.. చికెన్ పేస్ట్‌ను వడల ఆకృతిలో చేసి.. 3 గంటలు ఫ్రీజర్‌లో ఉంచండి. ఒక గిన్నెలో గిలకొట్టిన గుడ్డు, మరో గిన్నెలో మైదాపిండిని సిద్ధంగా ఉంచండి. కడాయిలో నూనె వేడి చేయండి. ఫ్రీజ్ చేసిన చికెన్ డోనట్స్‌ను ఒక్కొక్కటిగా ముందు గుడ్డు సొనలో, తరువాత మైదాపిండిలో ముంచి.. ఆపై నూనెలో వేయిండి. మీడియం మంట మీద బంగారు రంగులోకి మారాక తీస్తే.. రుచికరమైన చికెన్ డోనట్స్ రెడీ వడ్డించి ప్రశంసలు

# వారికి సమాధానం చెప్పాల్సిందే..

తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు న్నానంటూ అడుగుతూరు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే అంటున్నారు నిపుణులు. పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు,



అంతరిక్షం, ఆహారం, ఆటలువంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకుకెళ్లి వారి పుట్టక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్ల దాటిని ఆడప్లిలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లాలరని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి. □

# ప్రకృతే గురువు

ఆధ్యాత్మికం


హిమాలయమంత ఉన్నతమైంది, గంగా జలంలా పవిత్రమైంది హిందూ ధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జనించినందువల్లే ఇంతటి శక్తి కలిగుతుంది.

అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా,ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తోడపుట్టినవాళ్లు కలహించుకో కూడదని పేర్కొంది అధర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణికోటీ ఐక్యమత్యంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంవన సూక్తం. సంవన అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం 'సర్వేజనాః సుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. పకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది.



తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాత కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్మాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి.

# సేవలో మహిళలు ముందు !



విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు సేవ చేయడానికి ముందుండేది ఆడవాళ్లే. సామాజిక కార్యకర్తలుగా, హెల్త్‌కేర్ వర్కర్లుగా పనిచేసే వాళ్లలో 70 శాతం మంది మహిళలూ, అమ్మాయిలేనట. అయితే, 50 శాతం మహిళలకు కృషికి తగ్గ గుర్తింపు, ఫలితం అందడం లేదట. ఏది ఏమైనా.. అమ్మ ప్రేమను కుటుంబానికే కాదు, సమాజానికి అందించడంలోనూ మనకు మనమే సాటి! □



## నేటి నుండి పారాలింపిక్స్ ప్రారంభం

### 22 క్రీడల్లో 4,400 మంది అథ్లెట్లు.. భారత్ నుండి 84 మంది

**ఢిల్లీ:** పారిస్ వేదికగా పారాలింపిక్స్-2024 క్రీడలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కాబోతున్నాయి. ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్ వ్యవహరించనున్నారు. ఈ పారాలింపిక్స్ క్రీడా పోటీలు సెప్టెంబరు 8 వరకూ జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 4,400 మంది అథ్లెట్లు మొత్తం 22 క్రీడల్లో పాల్గొననున్నారు. అదే సమయంలో ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఇందుకు అనుగుణంగా పారా ఒలింపిక్స్ బరిలోకి దిగడం కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమయ్యారు. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాల పంట పంట పండిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలు అడియాలయ్యాయి. ఒక్క స్వర్ణమైనా సాధించ లేకపోయారు. ఇప్పుడా లోటు తీర్చేందుకు పసిడి పతక మోత మోగించేందుకు పారావీరులు సైఅంటున్నారు. దీంతో బుధవారం ప్రారంభమవుతున్న పారాలింపిక్స్‌లో పతకాలపై భారత్ అథ్లెట్లు కన్నేశారు. వీరిలో కొంత మంది ఏదో పతకం కాదు కచ్చితంగా స్వర్ణం సాధించే పట్టుదలతో ఉన్నారు. ఇక గత టోక్యో పారాలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అథ్లెటిక్స్ విభాగంలో అత్యధిక మంది పాల్గొననున్నారు. అలాగే ఆర్చరీ, బ్యాడ్మింటన్, కనావో, సైక్లింగ్, బ్లైండ్ జూడో, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో పోటీలోకి దిగుతున్నారు.

# వరల్డ్ టెస్ట్‌లో పాక్‌కు షాక్

## ఫైనల్స్ నుండి ఔట్!

### బంగ్లా చేతిలో ఓటమితో ప్రణాళిక రివర్స్

### హ్యాట్రిక్ కొట్టనున్న టీమిండియా



**ఢిల్లీ:** వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో దాయాది దేశం పాకిస్థాన్‌కు ఆదిలోనే షాక్ తగిలినట్లయింది. ఛాంపియన్‌షిప్‌పై భారీ ప్రణాళిక వేసుకున్న పాక్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ చేతిలో చావుదెబ్బతినడంతో అది రివర్స్ అయింది. ఇక భారత్ హ్యాట్రిక్ కొట్టేందుకు అవకాశాలు మరింత మెరుగుపడ్డాయి. త్వరలో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి కూడా ఫైనల్స్‌కు చేరిన అతి పెద్ద పోటీదారుగా భారత్ తలపడనుంది. మరోవైపు పాకిస్థాన్ జట్టు మొదటి సీజను నుండి నిరంతరం విఫలమవుతూ ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ టోర్నీలో పాకిస్థాన్ ఫైనల్‌కు చేరాలంటే దాదాపు అసాధ్యాన్ని సుసాధ్యం చేయాల్సి ఉంటుంది. ఈ ఛాంపియనషిప్ సైకిల్‌ను పాక్ గొప్పగా ప్రారంభించింది. స్వదేశంలో శ్రీలంకను తన మొదటి సిరీస్‌లో 2-0తో ఓడించింది. అయితే ఆ తర్వాత కష్టతరమైన టెస్ట్ ఆస్ట్రేలియాలో జరిగింది. ఫలితం ఊహించిన విధంగానే ఉంది. 0-3 తతేడాతో క్లీన్ స్వీప్‌తో సిరీస్‌ను కోల్పోయింది. అయినప్పటికీ ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్థాన్‌కు ఇంకా 3 హోమ్ టెస్ట్ సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. అందులు మొదటి సిరీస్ బాంగ్లాదేశ్‌తో జరిగింది. రావల్పిండి వేదికగా జరిగిన తొలి టెస్టులో బాంగ్లా 10 వికెట్ల తేడాతో పాక్‌పై విజయం సాధించింది. దీంతో పాక్ పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి పడిపోయింది. ఈ ఒక్క ఓటమితో పాకిస్థాన్ ఫైనల్ చేరే అవకాశాలు దాదాపు దూరమయ్యాయి. లార్డ్స్‌లో జరిగే ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్తాన్ ఇప్పుడు తమ మిగిలిన 8 టెస్టులు లేదా కనీసం 7 టెస్టులు గెలవాల్సి ఉంటుంది. ఇది పాక్‌కు దాదాపు అసాధ్యమే అవుతుంది. పాక్ తదుపరి టెస్ట్ బంగ్లాదేశ్‌తో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్ జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్ కోసం పాకిస్థాన్‌లో పర్యటించనుంది. పాక్ ఇంగ్లండ్ టూర్ గమనిస్తే ఇందులో కూడా మూడు మ్యాచ్‌లు గెలిచే అవకాశం కనిపించడం లేదు. తదుపరి 2వ టెస్టు కోసం దక్షిణాఫ్రికా పర్యటించాల్సిఉంది. ఇక్కడ కూడా విజయం దాదాపు అసాధ్యం. వెస్టిండీస్‌తో 2 మ్యాచ్‌లు ఆడాల్సిన చివరి సిరీస్ స్వదేశంలో జరుగుతుంది. ఇక టీమిండియా ప్రస్తుతం మూడు సిరీస్‌లు ఆడి నంబర్ 1లో ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, న్యూజిలాండ్‌తో 3 టెస్టులు ఆడాల్సి ఉంది. ఇందులో టీమిండియా కనీసం 4 మ్యాచ్‌లోనైనా సులువుగా గెలుపొందడం ద్వారా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది. టీమిండియా చివరి సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇది చాలా ముఖ్యమ ఐన సవాల్. ఇక్కడ 5 టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇవి నిర్ణయాత్మకమైనవిగా మారుతాయి. కనీసం ఇక్కడ జరిగిన టెస్టులో నైనా గెలిచి రెండు గ్రాలు సాధించడంలో టీమిండియా సఫలమైతే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడటం ఖాయం. గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా సిరీస్ గెలిచినప్పటికీ ఈ సారి కూడా దానిని తేలికగా తీసుకునే పరిస్థితి మాత్రం లేదు.

## నెదర్లాండ్స్‌పై కెనడా సూపర్ విక్టరీ


**ఢిల్లీ:** వరుస విజయాలతో దూసుకుపోతున్న నెదర్లాండ్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ముక్కోణపు టోర్నీలో ఆతిధ్య నెదర్లాండ్స్ జట్టు కెనడా చేతిలో మట్టికరిచింది. 8 పరుగుల తేడాతో కెనడా సూపర్ విక్టరీకొట్టింది. ఈ టోర్నీలో నెద ర్లాండ్స్‌కు ఇది తొఇ పరాజయం కాగా, కెన డాకు మొదటి విజయం. టోర్నీలో భాగంగా నెదర్లాండ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా శ్రేయయస్ మొవ్వ 33 పరుగులు, సాద్ బిన్ జాఫర్ 33 పరుగులతో రాణించడంతో జట్టు ఓ మోస్తరు స్కోర్ చేసింది. కెనడా ఇన్నింగ్స్‌లో ఆరోన్ జాన్సన్, పఠాన్, రవీంద్రపాల్ డకౌట్లు కాగా, నికోలస్ కిర్టన్ 13 పరుగులు, హర్ష్ ధాకర్ 10 పరుగులు, పర్వీన్ కుమార్ 4 పరుగులు, అచల్ కుమార్ 9 పరుగులు, డిల్లన్ హేలిగర్ 12 పరుగులు చేసి ఔటయ్యారు. డచ్ బౌలర్లలో కైల్ క్లెయిన్, వాన్ మీకెరెన్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, డొరామ్ 2 వికెట్లు, విక్రమ్‌జిత్ సింగ్ ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక 133 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కెనడా బౌలర్లు విజయవంతంగా కాపాడుకున్నారు. కెనడా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 124 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. పర్వీన్ కుమార్, కలీమ్ సనా తలో రెండు వికెట్లు పడగొట్టగా, హేలిగర్, సద్ బిన్ జాఫర్ చెరో వికెట్ ను దక్కించుకున్నారు.



## జన్మాష్టమి సేల్స్ టర్నోవర్ రూ.25 వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగా రూ.25వేల కోట్ల వ్యాపారం జరిగిందని వ్యాపారుల సంఘాల సమాఖ్య కైయిట్ వెల్లడించింది. పూలు పండ్లు మిఠాయిలు, పూజాసామగ్రి అలంకరణ వస్తువులు పాలు పెరుగు వెన్న డ్రైఫ్రైట్స్ పెద్ద ఎత్తున అమ్ముడయినట్లు కెయిట్ జాతీయ కార్యదర్శి ఎంపి ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. డిజిటల్ శకటాలు, సెల్ఫీ పాయింట్లు ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లుఖండేల్వాల్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రధాననగరాలు, పల్లెల్లో ఈనెల 26న పెద్ద ఎత్తున జన్మాష్టమి వేడుకలు జరిగాయి. మరోవైపు రాఖీ పండుగకూడా వచినచంది. ఇందుకోసం సుమారు 12 వేల కోట్ల వ్యాపారం జరిగిందనికైయిట్ అంచనావేసింది. 2022లో ఈపండుగకు ఏడువేల కోట్లు, 2021లో ఆరువేల కోట్లు, 2020లో ఐదువేల కోట్ల విలువచేసే విక్రయాలు జరిగినట్లు తేలింది. పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయని ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు మొగ్గుచూపుతున్నట్లుఖండేల్వాల్ అన్నారు.

## ఏడువేల కోట్లతో బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ!




**ముంబయి, ఆగస్టు 27:** ఐపిఒల్లోకి మరో భారీ సంస్థ వస్తోంది. బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఏడు వేల కోట్ల ఐపిఒకు సిద్ధం అవుతోంది సెప్టెంబరులోనే దలాల్‌స్ట్రీట్‌కు వచ్చేవిధంగా కసరత్తులు ముమ్మరంచేసింది. బజాజ్ ఫైనాన్స్‌కు అనుబంధంగా ఉన్న హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ స్టాక్ మార్కెట్లను ఒక కుదుపు కుదుపుతుందని అంచనా. ఆర్థికరంగంలో ఈ ఐపిఒ ఒక కొత్త బజ్‌ను సృష్టించింది. ఇన్వెస్టర్లు ఇక ఇష్యూధర, బిడ్డింగ్ తేదీలకోసమే ఆశగా చూస్తున్నారు. వ్యూహాత్మక మూలధన సమీకరణలోభాగంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు రావాలనినిర్ణయించింది. ఆర్బీఐ నిబంధనలను పూరిస్తూనే క్యాపిటల్ మారెనకట్లకు వసానతమని చెపుతోంది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు విధిగా స్టాక్ ఎక్ఛేంజిల్లో వచ్చేనెల చివరినాటికి విధిగా లిస్టింగ్ కావాలని ఆర్బీఐ ఆదేశించింది. ఈ గడువు లోపే బజాజ్ హైసింగ్‌ఫైనాన్స్ తన ముసాయిదా ఐపిఒ దరఖాస్తులను సెబీకి అందచేసింది. గత జూన్‌లోనే ఏడు వేలకోట్ల ఐపిఒకు రావాలని దరఖాస్తులుచేసింది. షేర్ల తాజా విడుదల, ఆఫర్‌ఫర్ సేల్ విధానంలో కూడా నిధులు సమీకరిస్తుంది. ఇక బజాజ్‌ఫైనాన్స్ ఐపిఒ నాలుగువేలకోట్లకు జారీ అవుతోంది. అదనపు షేర్లను మూడువేల కోట్ల విలువైన వాటిని ఆఫర్‌ఫర్‌సేల్‌రూటులో జారీచేస్తోంది. ముందు బజాజ్‌హౌసింగ్ ఫైనాన్స్ మూలధన బేస్‌ను పెంచేందుకే ఈ ఐపిఒలతో నిధుల సమీకరణ చేపట్టింది. ఇందులో ఉద్యోగులకోసం కూడా కొన్ని షేర్లుకేటాయించాలనినిర్ణయించినట్లు సమాచారం. పదిరూపాయల ముఖవిలువ కలిగిన షేర్లను అర్హులైన ప్రమోటర్లకు కూడా కేటాయింపు ఉంటుంది. వ్యక్తులు, అవిభాజ్య హిందూ కుటుంబాలనుంచి ఉన్న ప్రమోటర్ల పబ్లిక్ ఈక్విటీ యాజమాన్యానికి వీటినికేటాయిస్తారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.